

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 10 సెప్టెంబర్ 2026
పేజీలు : 8

# నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు




నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పరిష్కారం నుంచి గణేష్ ఉత్సవాల భద్రత వరకు సమగ్ర కార్యాచరణ

సీసీటిఎన్ఎస్ లో కేసుల వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై నిరంతర నిఘా

దొంగతనాల నివారణకు రాత్రి గస్తీ, సాంకేతిక నిఘా పటిష్టం చేయాలి గణేష్ మండపాల వివరాలను ముందస్తుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

# ఓటర్ల జాబితా సవరణ పక్కాగా చేపట్టాలి





ఓటర్ల జాబితా ప్రత్యేక సమ గ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్ర క్రియను ఎలాంటి పొరపాట్ల కు తావులేకుండా అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాల ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక రెవెన్యూ గార్డెన్‌లో బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవల్ ఏ జెంట్లు, వార్డు అధికారులతో ఓటర్ల జాబితా సవరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సర్వే తీరు, నో-మ్యాపింగ్ డేటాలోని సాంకేతిక సమస్యల పరిష్కారంపై అధికారులకు ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నో- మ్యా పింగ్ పరిధిలోని ఓటర్లందరికీ యుద్ధ ప్రాతిపదికన నోటీసులు అందజేయాలని స్పష్టం చేశారు. విచారణ (హీరింగ్) చేపట్టి సరైన పత్రాలు సేకరించిన వెంటనే రోజూవారీగా యాప్ లో వివరాలను

# జిల్లాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు



**ఆదిలాబాద్ బ్యూరో, (ప్రజా జ్యోతి )** జిల్లాల్లో పర్యాటక రంగ అ భివృద్ధికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర యువజన, పర్యా టక, సాంస్కృతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా ల్లో పర్యాటక రంగం అభి వృద్ధికి చేపట్టవలసిన చర్యలపై ఆమె ఇతర ఉన్నతాధి కారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ, జిల్లాల్లోని అన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి ప్రతి జిల్లాకు నోడల్ పర్యాటక అధికారులను నియమించాలన్నారు.



# గణపతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

-గణపతి మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

-అధిక శబ్దం వచ్చే డీజే లకు అనుమతులు లేవు

-నాణ్యమైన వస్తువులను మండల నిర్మాణానికి వినియోగించాలి

-సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు... జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగాకాళోజీ జయంతి

## తెలంగాణ ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా ఉద్యమాల గొంతుక కాళోజీ

## జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 9 ,( ప్రజాజ్యోతి ).** తెలంగాణ ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా ఉద్యమాల గొంతుక కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల సమస్యలను తన రచనలు, కవిత్వం ద్వారా సమాజానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో, సామాజిక విలువలను పెంపొందించడంలో ఆయన సాహిత్యం ఎంతో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. కాళోజీ గారి “నా గొడవ” వంటి రచనలు ప్రజల ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసి, అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యాన్ని కల్పించాయని అన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాస్వామ్య



విలువలు, సామాజిక బాధ్యత వంటి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఎస్పీ సూచించారు. కాళోజీ నారాయణరావు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ యూనస్ అలీ, ఎస్బి సీఐ మల్లేష్, ఆర్ ఐ లు రామ్ నిరంజన్, శేఖర్, శ్రీపాల్, ఆర్ ఎస్ ఐ లు మరియు డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు

# ఉపాధ్యాయురాలు శివలీలకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

## – కుమారి లో ఘనంగా సన్మానం

**నేరడిగొండ సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** కుమారి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శివలీల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం పట్ల గ్రామ ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఉత్తమ అవార్డు గ్రహీత శివలీల మేడమ్‌ను కుమారి గ్రామంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. శివలీల మేడమ్ అందిస్తున్న విద్యాసేవలకు ఈ గుర్తింపు రావడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆమె పడుతున్న శ్రమకు ఈ అవార్డు తగిన ప్రతిఫలమని ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్



ఆడెపు రవి, వార్డు సభ్యులు, కుమారి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శైలేందర్, పాఠశాల యజమాన్య కమిటీ చైర్మన్ కీర్తి గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. గంగాధర్, ఉపాధ్యాయినులు వాణిశ్రీ, లక్ష్మి, సి.ఆర్.పి సురేందర్ మరియు గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ‘యాంటీ డ్రగ్’ అవగాహన సదస్సు

**ఖానాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోఖానాపూర్ మండలం లోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో నశా ముక్త్ భారత్ అభియాన్ మార్గదర్శకాలకు అనుగుణంగా డిజిటల్ స్క్రీన్‌పై ప్రదర్శన ద్వారా విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిల్లా నార్కోటిక్ విభాగం ఇంచార్జీ రాజశేఖర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. మెదడు పనితీరు, ఆలోచనా శక్తి, జ్ఞాపకశక్తి క్షీణించి విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకునే ప్రమాదం ఉంది అన్నారు. ఒక్కసారి డ్రగ్స్ బారిన పడితే కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఛిన్నాభిన్నమవుతాయి. మాదకద్రవ్యాల రవాణా, కొనుగోలు, నిల్వ లేదా వినియోగం చట్టరీత్యా తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం ప్రకారం డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే బెయిల్ లభించడం కష్టమని, కఠిన జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు ఉంటాయని హెచ్చరించారు. క్రిమినల్ రికార్డు నమోదైతే భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు,




పాస్‌పోర్ట్ వంటివన్నీ రద్దవుతాయని వివరించారు. విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలు, చదువుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. చుట్టుపక్కల ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా లేదా వినియోగిస్తున్నా భయపడకుండా యాంటీ డ్రగ్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నరేందర్, ఉపాధ్యాయులు వి. అంజయ్య, షేక్ ఇమ్రాన్ లు 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన నిర్మల్ జిల్లా ఇన్చార్జి రామ్ కిషన్ రెడ్డి



**సోన్, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):**సోన్ మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన దేవుల అక్షయ్, పడాల మహేష్ గత శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మరణించారు. మరణ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ నిర్మల్ ఇన్చార్జ్ రామ్ కిషన్ రెడ్డి వాళ్ల కుటుంబీకులను పరామర్శించి ఆత్మకి శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ సోన్ మండల ప్రెసిడెంట్ సాయ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ముత్యం రెడ్డి, సల్ల ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# ఖరీఫ్ పంటల కొనుగోలుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 9 ,( ప్రజాజ్యోతి ).** ఖరీఫ్ (వానాకాలం) పంటల కొనుగోలు ప్రక్రియను సజావుగా, పకడ్బందీగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఖరీఫ్ పంటల కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో జిల్లాలో పంటల కొనుగోలు ప్రక్రియను అధికారులు సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేశారని, అదే స్ఫూర్తితో ఈసారి కూడా కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గత కొనుగోలు ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురైన సమస్యలు, అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు, జాప్యం కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు మండలాల వారీగా పంటల సాగు విస్తీర్ణం, అంచనా దిగుబడి తదితర వివరాలను సేకరించి, అవసరానికి అనుగుణంగా తగిన సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మౌలిక వసతులు, సిబ్బంది, ఇతర సౌకర్యాలను ముందుగానే సమకూర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని గోదాముల్లో ప్రస్తుతం నిల్వ ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం తరలించి, రానున్న ఖరీఫ్ ధాన్యం నిల్వకు గోదాములను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో వ్యవసాయ, పౌర సరఫరాలు, మార్క్‌ఫెడ్, డీఆర్‌డీఏ, బ్యాంకింగ్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, ఎల్‌డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పరిష్కారం నుంచి గణేష్ ఉత్సవాల భద్రత వరకు సమగ్ర కార్యాచరణ**

**సీసీటిఎన్ఎస్ లో కేసుల వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై నిరంతర నిఘా**

**దొంగతనాల నివారణకు రాత్రి గస్తీ, సాంకేతిక నిఘా పటిష్టం చేయాలి గణేష్ మండపాల వివరాలను ముందస్తుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి**

**ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణకు పటిష్ట ప్రణాళిక జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 9 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన నేరాలు, దర్యాప్తులో ఉన్న కేసులు, దీర్ఘకాలిక పెండింగ్ కేసుల పురోగతి, శాంతిభద్రతల పరిస్థితి, పోలీస్ స్టేషన్ల పనితీరు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు కీలకమని, ప్రతి అధికారి తమ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు, నేరప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.





### పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వర్గీకరించి, దర్యాప్తులో ఉన్న లోపాలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో కేసుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, అనవసరంగా కేసులను పెండింగ్‌లో ఉంచరాదని స్పష్టం చేశారు.

### సీసీటిఎన్ఎస్ నమోదులపై ప్రత్యేక దృష్టి

పోలీస్ స్టేషన్లలోని మాన్యువల్ రికార్డులు, సీసీటిఎన్ఎస్ లో నమోదైన వివరాలు ఒకే విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, ఇతర సంబంధిత వివరాలను సీసీటిఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు.

### రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా

రౌడీషీటర్లు, గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు, నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో ముందస్తు చర్యలు చేపట్టి నేరాలను నివారించాలని సూచించారు.

### దొంగతనాల నివారణకు రాత్రి గస్తీ పటిష్టం

ఇళ్ల దొంగతనాలు, వాహన చోరీలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఎస్పీ సూచించారు. రాత్రి వేళల్లో గస్తీని పెంచడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు, క్లూస్ టీమ్, సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.

### సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన

ఆన్‌లైన్ మోసాలపై ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించడం లేదా ఎన్సిఆర్పి పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్, నకిలీ నెంబర్ ప్లేట్లపై చర్యలు

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ నెంబర్ ప్లేట్లు, నెంబర్ ప్లేట్ మార్పులు, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని తెలిపారు.

### గణేష్ ఉత్సవాలకు పటిష్ట భద్రతా ప్రణాళిక

నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సమగ్ర భద్రతా చర్యలు చేపడుతోందని ఎస్పీ తెలిపారు.గణేష్ మండపాల నిర్వాహకులు తమ మండపానికి సంబంధించిన మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిర్వాహకులు, కమిటీ సభ్యుల వివరాలు, గణేష్ విగ్రహం, ఊరేగింపు, నిమజ్జన వాహనాలు తదితర సమాచారాన్ని తెలంగాణ పోలీస్ అధికారిక ఆన్‌లైన్లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు.మండపాల వివరాలు ముందుగానే అందుబాటులో ఉండటం ద్వారా ప్రాంతాల వారీగా పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, ఊరేగింపు మార్గాల నిర్ణయం, నిమజ్జన ఏర్పాట్లు, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్పందన వంటి అంశాలను మరింత సమర్థవంతంగా ప్రణాళిక చేసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం లేకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తూ, తమ వివరాలను ముందస్తుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఏఆ యూనస్ అలీ, ఇన్‌స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కృష్ణ, రవీందర్ నాయక్, సమ్మయ్య, సాయి కుమార్, దీపక్, ఆర్ఐ అడ్మిన్ రామ్ నిరంజన్, శేఖర్, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్ఓలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు, ఆయాల అక్రమ అరెస్టులను ఖండించిన సీఐటీయూ

**ఉద్యోగ భద్రత కల్పించాలి -- వేతనాన్ని 18,000కు పెంచాలి**

**అంగన్వాడీ కేంద్రాల్లో పీఎం శ్రీ ఆధారిత ప్రీ-ప్రైమరీ విద్యా విధానాన్ని అమలు చేయాలి**

**సోన్ , సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమానికి తరలివెళ్తున్న నిర్మల్ జిల్లా అంగన్వాడీ టీచర్లు, ఆయాలను పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీఐటీయూ నిర్మల్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.. పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ అరెస్టు కు నిరసన తెలియజేస్తూ తెలంగాణ అంగన్వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ టసిఐటియుఱ సోన్ మండల అధ్యక్షులు అనురాధ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేయడం వారి హక్కు అని, అలాంటి కార్యక్రమాలకు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టులు చేయడం దుర్మార్గమని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది అంగన్వాడీ టీచర్లు, సహాయకులు తమ డిమాండ్ల



సాధన కోసం హైదరాబాద్‌లో అసెంబ్లీ వద్దకు తరలివచ్చారని, అదే సమయంలో నిర్మల్ జిల్లాలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో పాటు వందలాది మందిని పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు.అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని నెలకు కనీసం రూ 18,000 వేతనం చెల్లించాలని, అంగన్వాడీ కేంద్రాల్లో పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ ఆధారిత ప్రీ-ప్రైమరీ విద్యా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగామణి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టాలి

## ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 9 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లాల్లో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, పర్యాటకులను ఆకర్షించేలా సమగ్ర చర్యలు చేపట్టాలని రాష్ట్ర యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా వాణి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను గుర్తించి, వాటిని దశలవారీగా అభివృద్ధి చేయాలన్నారు పర్యాటక రంగ అభివృద్ధి కోసం ప్రతి జిల్లాకు నోడల్ పర్యాటక అధికారిని నియమించాలని సూచించారు. పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించేందుకు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల సహకారం తీసుకోవాలని తెలిపారు. అన్ని పర్యాటక ప్రాంతాల్లో తాగునీరు, ఆహార సదుపాయాలు, రవాణా, మరుగుదొడ్లు, పార్కింగ్, పారిశుద్ధ్యం, సీసీ కెమెరాలు, భద్రత తదితర మౌలిక వసతులను మెరుగుపరచాలని ఆదేశించారు. సందర్శకులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ప్రత్యేక దృష్టి సారించాల న్నారు.సినిమా చిత్రీకరణకు అనువైన ప్రకృతి, చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలను గుర్తించి, వాటిని అవసరమైన సదుపాయాలతో అభివృద్ధి చేయాలని సూచించారు. త్వరలో నిర్వహించనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడంతో పాటు, విద్యార్థులకు పర్యాటక రంగంపై వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించాలని తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపడతామని తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను మరింత అభివృద్ధి చేసి, సందర్శ కులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామ న్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు, విద్యార్థులకు పర్యాటక రంగంపై వివిధ పోటీలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను గుర్తించి, వాటి ప్రచారం, మౌలిక వసతుల అభివృద్ధి, సందర్శకుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్ఓ రాథోడ్ రమేష్, డీపీఓ శ్రీనివాస్, డీఐఈఓ పరశురామ్, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ పక్కాగా చేపట్టాలి





జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి )** ఓటర్ల జాబితా ప్రత్యేక సమ గ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్ర క్రియను ఎలాంటి పొరపాట్ల కు తావులేకుండా అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాల ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక రెవెన్యూ గార్డెన్‌లో బూత్ లెవల్ అధి కారులు, బూత్ లెవల్ ఏ జెంట్లు, వార్డు అధికారులతో ఓటర్ల జాబితా సవరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సర్వే తీరు, నో-మ్యాపింగ్ డేటాలోని సాంకేతిక సమస్యల పరిష్కారంపై అధికారులకు ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నో- మ్యా పింగ్ పరిధిలోని ఓటర్లందరికీ యుద్ధ ప్రాతిపదికన నోటీసులు అందజేయాలని స్పష్టం చేశారు. విచారణ (హీరింగ్) చేపట్టి సరైన పత్రాలు సేకరించిన వెంటనే రోజూవారీగా యాప్ లో వివరాలను అప్‌లోడ్ చే యాలన్నారు. నిర్దేశిత పత్రాలు సమర్పించకపోతే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఈ విషయాన్ని ఓటర్లకు అర్థమయ్యేలా వివ రించాలని సూచించారు. 1987 కంటే ముందు ప్రభు త్వం జారీ చేసిన పత్రాలు, పదో తరగతి సర్టిఫికెట్, నివాస ధ్రువీకరణ, బ్యాంకు పాస్‌బుక్, పాస్‌పోర్ట్, జీవో- 58 లేదా తహసీల్దార్ జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రా లను పుట్టిన తేదీ నిర్ధారణ కు ప్రామాణికంగా తీసుకోవ చ్చని స్పష్టం చేశారు. ఏ వి ధమైన పత్రాలు లేని అర్హులైన పేద ఓటర్ల నుంచి మీ- సేవ కేంద్రాల ద్వారా కుల, నివాస, జనన ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేయించాలని తెలిపారు. ఎస్. ఐ. ఆర్ కింద వచ్చే దరఖాస్తుల ను 48 గంటల్లోగా పరిష్క రించి సర్టిఫికెట్లు జారీ చేసే లా తహసీల్దార్లు ప్రత్యేక చొ రవ చూపాలన్నారు. ఇందు కు మీ-సేవ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఎస్. ఐ.ఆర్ ప్రక్రియకు నవంబరు 5 వరకు గడువు ఉన్నప్పటి కీ, చివరి నిమిషం వరకు వేచి చూడ కుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల ఫారాలు (ఫారం-6, 7, 8) సమర్పణకు అక్టోబరు 7 ఆఖరు తేదీ అని గుర్తు చేస్తూ, బీ ఎ ల్వోలకు వార్డు అధికారులు, ఆర్పీలు పూర్తి సహకారం అందించాలని పేర్కొన్నారు. అనంతరం బిఎల్ఓ, బి ఎల్ఏ సందేహాలను కలెక్టర్, అధికారులు నివృత్తి చేశా రు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీవో జగదీశ్వర్ రావు, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ రాజు, తహసీల్దార్లు శ్రీనివాస్, వేణు, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ ఇస్తారి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోరిగాంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ



**నేరెడిగొండ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)లో భాగంగా నేరడిగొండ మండలం లోని బోరిగాం గ్రామంలో బుధవారం హియరింగ్ నిర్వహించారు. ఓటర్ల జాబితాలో నమోదైన వివరాలపై వచ్చిన అభ్యంతరాలు, సవరణలకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయి లో పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో సక్ర మంగా ఉండేలా, ఓటర్ల వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే నిబంధనల ప్రకారం సరిచేసే చర్యలు చేపట్టారు. హియరింగ్ సందర్భంగా గ్రామస్థులు తమ ఓటరు వివరాలు, జాబితాలో ఉన్న అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించిన అధికారులు నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్, గ్రామ సర్పంచ్ వినీష్, ఉప సర్పంచ్ సంగీత బాయి, జూనియర్ అసిస్టెంట్ ఆడెపు రాజారాం, పోశెట్టి, అడెల్లు, బీఎల్ఓ బలరాం, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# టీటీటీ డబ్ల్యూ ఎస్ 2.0లో శ్రీరామ్ గణేశ్‌కు 'బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు'




**ఖానాపూర్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి )** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్-19 ఆధ్వర్యంలో నిర్మల్‌లో నిర్వహించిన ట్రైన్ ద ట్రైనర్ వర్క్‌షాప్ (టీటీటీడబ్ల్యూ స్ 2.0) విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో శిక్షణ, అసెస్‌మెంట్, మూల్యాంకన ప్రక్రియలను విజయవంతంగా పూర్తి చేసిన నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన శ్రీరామ్ గణేశ్‌కు 'ప్రొవిజనల్ ట్రైనర్ ఆఫ్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్' గా గుర్తింపు లభించింది. శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నందుకు 'బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు'ను అందుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరామ్ గణేశ్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ద్వారా పొందిన శిక్షణను సమాజంలోని మందికి చేరువ చేసి, యువతలో నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, శిక్షణ నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డి, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్-19 జిల్లా అధ్యక్షులు వాడేకర్ లక్ష్మణ్, హెడ్ కోచ్ ఆకుల ఉదయభాస్కర్, ట్రైనర్స్, మెంటర్స్ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన కొత్త ట్రైనర్లను తీర్చిదిద్దుతూ వ్యక్తిగత, సంస్థాగత, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# రైతన్నల ఎడ్ల పండుగ-నేడు పోలాల పండుగ

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రజల ప్రధాన జీ వనాధారం వ్యవసాయం. వ్యవసాయం ఆధారంగానే గ్రామాలు, చెరువులు, వృ త్తులు, సంస్కృతులు నిర్మిం చబడుతు వచ్చాయి. రక రకాల ఆచార సాంప్రదాయా లతో పండుగలు జరుపు కుంటున్నారు. తరతరాల నుండి వస్తున్న పండుగలకు ఒక ప్రత్యేకత, పరమార్థం ఉంది. తెలంగాణలో జరు పుకునే పండుగలలో సం స్కృతి, సాంప్రదాయాలతో పాటు సామూహిక భాగ స్వామ్యానికి ప్రాధాన్యత ఉంటుంది. కొన్ని పండుగలు పురాణేతిహాసాలకు సంబం ధించినవి అయితే మరి కొన్ని స్థానిక అంశాలతో ము డిపడి ఉన్నాయి. ఈ పండు గలు తరతరాల నుండి నేటి వరకు వాటి ప్రత్యేకతను చాటుతున్నాయి. అందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుపుకునే పొలాల పండగ. ఈ పండుగ మైదాన ప్రాం తం గిరిజనులు వైవిధ్యంతో జరుపుకుంటారు. సెప్టెంబర్ 11 గురువారం శ్రావణ బహుళ అమావాస్య రోజున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతన్నలు 'పొలాల పండగ' లేదా 'ఎడ్ల పండగ' లేదా 'పోలా' అనే పేరుతో ఘనంగా తమ పంట చేనులను దున్నే ఎద్దులను దీనికి గు ర్తింపుగా పండగను జరుపు తారు. తమ ఎద్దులనే పూ జగ భావించి పండుగగా జ రుపుతారు. ఎద్దులను ఉగాది, దీపావళి రోజున కూడా పూజిస్తారు కానీ పోలాల పండగ ప్రత్యేకత వేరు.

**బరులు దింపుట:**

పొలాల పండుగ ఒకరోజు ముందు రాత్రి 6 నుంచి 7 గంటల సమయంలో ఎడ్ల కాళ్లను నీటితో కడిగి, పసు పు, కుంకుమతో బొట్టుపెట్టి, హారతి ఇచ్చి నూనెలో పసుపు వేసి నూతన చిన్న వ స్త్రం తో వాటి మెడ పైన ఈ లేపనం పూస్తూ బరువు మో సి, అరకదున్నే ఎడ్లు మెడ ప్రదేశం బరువు మోతకు సా కేతకంగా ఈ ప్రదేశానికి లేప నం చేసి అనంతరం రెండు రోజుల వరకు పంట పొలా ల్లో ఎలాంటి పనులకు ఎడ్ల ను ఉపయోగించరు.

**ఇండ్ల అలంకరణ:**

ఉదయం పూట ఇండ్లు ప శువుల పేడతో వలికి రం గురంగుల ముగ్గులతో అలంకరిస్తారు. ఇంటి గుమ్మా లకు, పశువుల కొట్టాలకు, వీధి ప్రవేశ ద్వారానికి మా మిడి తోరణాలు కట్టి పచ్చని వాతవరణం తో గ్రామ దే వతలను ఆలయానికి కూ డా శుభ్రపరిచి మామిడి తో రణాలతో అలంకరించి ఇంటి గుమ్మం ముందు మోదుగ కొమ్మలను ఇంటి గడప లు పశువుల కొట్టాల ముందు ఉంచుతారు. వాటికి ప సుపు, కుంకుమతో పాటు మోదుగు నారతో మధ్యలో బిల్వపత్రాలు కడతారు. ఇం టిలో మట్టి ఎడ్ల జతలకు రంగు కాగితాలు (బ్యాగడ) తో అలంకరించి అక్కడనే మట్టి ఎద్దులకి ఇరువైపున జొన్నలు లేదా బియ్యము పైన ఐదు కుండలను వరు సగా పేరుస్తారు. అందులో తీపి గారెలు, గారెలు ఉంచు తారు. ఐదు రోజులు అంటే వినాయక చవితి పండగ త ర్వాతనే కుండలను తెరుస్తారు.



**ఎడ్ల అలంకరణ:**

వ్యవసాయంలో సగభాగ మైన ఎడ్లను గ్రామంలో గల నీటి వనరులు నది, వాగు, చెరువుల వద్దకు తీసుకు వె ళ్లి శుభ్రంగా కడుగుతారు. ఇంటిదగ్గర వాటి కొమ్ములకు పెయింటింగ్ రంగులతో వి విధ ఆకృతులను గీస్తారు. ప్రత్యేకంగా కర్రతో తయారు చేసిన ఫ్రేమ్లను కూడా కొ మ్ములకు కడతారు. ఎడ్లకు ఎంబ్రాయిడింగ్ తో తయా రు చేసిన శివ,పార్వతుల వివిధ చిత్రాలతో ఉన్నటు వంటి వస్త్రాలు (ఝూళ్ళు) ఎడ్లపై కప్పుతారు. రంగు రంగుల బెలూన్స్ ను కూడా అలంకరణలో వాడుతారు. రంగురంగుల కాగితాలను కూడా అలంకరణలో భాగం. మెడలో గంటలు, కాళ్లకు గజ్జెలు పూలదండ లు వేసి, నూతన తాళ్లతో మూ కుతాడు, మూర్కెలు ధరింప చేస్తారు. కొత్త తాడు పగ్గాన్ని వాడుతారు. మోదుగ నార లతో నుదుటిపై బిల్వపత్రం తో దారంగా దరింప చేస్తా రు. పూల దండలు వేసి ఆగర్బత్తులు వెలిగించి రైతన్న రాజసాన్ని ఎడ్లలో చూసు కుంటారు.

**గ్రామ ఉత్సవము:**

సాయంత్రం సమయంలో డబ్బు చప్పులతో గ్రామం పెద్ద (పటేల్) ఇంటి నుండి మొదట ఎడ్ల జత తీసుకు వెళ్తారు. అలాగే ప్రతి ఇంటి నుంచి ఎడ్ల జతలను గ్రామంలో వరుస క్రమంలో నిలుచో పెడతా రు. ఇక్కడ గ్రా మస్తులు వివిధ రకాల పా టలు, డైలాగ్స్ తో ఒకరి పై న ఒకరు పాడుతూ ఆనం దాన్ని పంచుకుంటారు. ఎద్లు పట్టుకునే పాలేరుకు యజమాని నూతన వస్త్రా లను అందజేస్తారు. ఉత్స వంలో గ్రామ పెద్ద మేజర్ కుల పెద్ద డప్పు చప్పులతో అన్ని ఎడ్లకు నీటిని ముంత తో సమర్పించి, రెండవసారి దివిటీలతో వెళుతూగుగ్గి లంతో దూపం వేయడం, మూడవసారి పటేల్ ఇంటి నుంచి తీసుకు వచ్చిన వెదురు కర్రకునూతన తాడుతో అలంకరించి ప్రతి ఎడ్ల పై నుండి తిప్పిన అనంతరం గ్రామదేవతల ఆలయాలు పోచమ్మ, హను మాన్, రామాలయం, శివాలయాల దగ్గరికి తీసుకువెళ్లి నమస్క రింప చేస్తారు.

**నైవేద్యం:**

ఎడ్లకు ఉత్సవం అనంతరం ఇంటిదగ్గర చాటలో జొన్నలు, తీపి అన్నం (పెరుగు, పాలతో) తమలపాకులలో ఉంచి అప్పాలు, గారెలు, బూరెలు (భక్షాలు) ముందుగా ఎడ్ల పాదాలను నీటితో కడిగి పసుపు, కుంకుమ బొట్టు పెట్టి తీసుకొచ్చిన నైవే ద్యాన్ని ఎడ్లకి అందజేస్తారు. కొన్ని నీళ్ల తాగించి వాటి పాదాలను నమస్కరిస్తారు. వీటిని శివుని వాహనం నందిగా భావిస్తారు. ఏడాది పొ దవున రైతుకు సేవ చేసినం దుకు ఎడ్లకు శ్రమకు గుర్తిం పుగా పండగ చేయడం దీని విశిష్టత. ఇంట్లో బంధువులు సంవత్సరం పొడుగునా పనికి వచ్చే కూలీలకు తీపి వంటలతో విందు భోజనం ఏర్పాటు చేస్తారు.

**బడగ :**

నెల రోజులు అమావాస్య ముందు నుండి గ్రామంలో ఎవరు మందు, మాంసం తీ సుకోరు. కటింగ్ కూడా చే సుకోరు. గ్రామ దేవతల ఆలయాలు రాత్రిపూట మూ సివేస్తారు. ఈ మాసం తాం త్రిక విద్యలకు అనుకూల మని గ్రామస్తుల యొక్క న మ్మకం. నెల రోజులు భజనలు, సంకీర్తనలు జరుపుతారు. పొలాల పండగ అనం తరం మరుసటి రోజు జరిగే బడగ పండగ రోజు నుంచి మాంసం తీసుకోవడం మొ దలుపెడుతారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటికీ ఆచార వ్యవహారాలు, సాం ప్రదాయాలు పండుగలు నేటి ఆధునిక కాలంలో కూడా పాటించడం జరుగుతున్నది.

# జిల్లాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

రాష్ట్ర యువజన, పర్యాట క, సాంస్కృతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసా ద్

**ఆదిలాబాద్ బ్యూరో, (ప్రజా జ్యోతి )** జిల్లాల్లో పర్యాటక రంగ అ భివృద్ధికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర యువజన, పర్యా టక, సాంస్కృతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా ల్లో పర్యాటక రంగం అభి వృద్ధికి చేపట్టవలసిన చర్యలపై ఆమె ఇతర ఉన్నతాధి కారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ, జిల్లాల్లోని అన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి ప్రతి జిల్లాకు నోడల్ పర్యాటక అధికారులను నియమించాలన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లూయె న్సర్ల ద్వారా సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కల్పించా లన్నారు. అన్ని పర్యాటక ప్రాంతాల్లో తాగునీరు, ఆహార పదార్థాలు, ముఖ్య పట్టణాల నుంచి రవాణా సౌకర్యం, మరుగు దొడ్లు, సీసీ కె మెరాలు, భద్రత, పార్కింగ్, పారిశుద్ధ్యం, తదితర సౌకర్యాలు



మెరుగ్గా ఉండాల న్నారు. సినిమాల చిత్రీకరణ కు అనుకూలమైన ప్రాంతాలు గుర్తించి, అభివృద్ధి పర చాలన్నారు. త్వరలో రానున్న ప్రపంచ పర్యాటకదినో త్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్క రించుకొని విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని తెలిపారు. కలెక్టరేట్లోని వీసీ హాల్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులతో కలిసి హా జరై మాట్లాడుతూ, జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి



చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రపంచ పర్యా టక దినోత్సవాన్ని విజయ వంతంగా నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు పర్యాటక రంగం అంశంపై పోటీలు ని ర్వహిస్తామని, అన్ని పర్యా టక ప్రాంతాల్లో సందర్శకుల కు తగిన వసతులు కల్పిం చేలా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్లు ఆర్.ష ఎస్.చిత్రా, ఎస్.రాజేశ్వర్, జడ్పీ సీఈవో రవి, ఇతర అధికారులు, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి





-గణపతి మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
-అధిక శబ్దం వచ్చే డీజే లకు అనుమతులు లేవు
-నాణ్యమైన వస్తువులను మండల నిర్మాణానికి వినియోగించాలి
-సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు.
-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**బోథ్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గణపతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్ లో నాలుగు మండలాల బోథ్, బజార్హత్నూర్, నేరడిగొండ, సోనాలల కు చెందిన గణపతి మండప నిర్వహక కమిటీ సభ్యుల సమావేశాన్ని జిల్లా పోలీసు యంత్రాంగం బుధవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మండప నిర్వహణ కమిటీలు సభ్యులకు పలు సూచనలు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతిని, సాంప్రదాయాన్ని కాపాడుతూ, దానిని భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ గణపతి విగ్రహాల ఏర్పాటు అనే పండుగ, ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. పోలీసు యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని మండప నిర్వహణ కమిటీ సభ్యులను ఉద్దేశించి పలు సూచనలు చేయడం జరిగింది. ఆన్లైన్లో వచ్చిన లింకు ద్వారా ప్రతి ఒక్క గణపతి మండపం రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేసుకోవాలని, దీని ద్వారా గణపతి నవరాత్రి ఉత్సవాలలో చేయవలసిన బందోబస్తు కేటాయించవలసిన పోలీసు సిబ్బంది నిమర్జనం ఏర్పాట్లకు మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామాలలో సాధ్యమైనంతవరకు ఒకే గణపతి మండపం ఏర్పాటు చేసే విధంగా ప్రజలందరూ కలిసికట్టుగా ఉన్న భావాన్ని తెలియజేయాలన్నారు. గతంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని, నూతనంగా ఏర్పాటు చేసే వారికి అనుమతులు లేవని తెలిపారు. ఈ కార్యక్రమం లో 4 మండలాలలో ఏర్పాటు చేయనున్న గణపతి మండప నిర్వాహక కమిటీ సభ్యులు దాదాపు 250 మంది పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సీఐ లు డి గురుస్వామి, సిహెచ్ రమేష్, ఎస్సైలు వి పురుషోత్తం, రమేష్, సిబ్బంది, గణపతి మండపాల నిర్వాహకులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలి

నీటి వనరులను కాపాడాలి: కలెక్టర్ కె. హరిత



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 9** ప్రజా జ్యోతి పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారు చేసిన విగ్రహాలను వినియోగించకుండా పర్యావరణహిత గణపతులను పూజించాలని కోరారు.కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో జిల్లా కేంద్రంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి వనరులను పరిరక్షించవచ్చని తెలిపారు.ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణహిత పద్ధతులను పాటించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మార్మట్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం. డేవిడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ , తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగా, జడ్పీ సీఈవో, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా కాలోజీ జయంతి వేడుకలు



**జన్నారం,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజున తెలంగాణ మహనీయుడు కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనం గా నిర్వహించారు. జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసే ఘన నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ విజిత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నిజాం ను ఎదిరించి తెలంగాణలో విద్యాభివృద్ధికి కృషి చేశారని ,తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం బాపూరావు,సాయికుమార్, రవీందర్,నాగేశ్వర రావు,మోహన్, దేవేందర్, శశికళ మేడం,కర్ణాకర్, స్వరూప , కుమారస్వామి, శివరాం,అభిలాష్, కొమురయ్య,అనిత తదితరులు

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకుసన్మానం



**బోథ్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** మండలంలోని కౌఠ బి ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు శశిధర్ రెడ్డి శ్రీరామ్ లను వివేకానంద యూత్ సభ్యులు బుధవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేస్తూ, విద్యారంగంలో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించడం పట్ల యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డులు కౌఠ బి పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య వీడీసీ చైర్మన్ అశోక్ రెడ్డి, రమణ గౌడ్ రాజు రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, స్వామి వివేకానంద యూత్ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ పట్టణంలో మి షన్ భగీరథ నీటి సమస్య ను పరిశీలించిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ పట్టణంలోని రైల్వే లైన్ అవతలి వైపు ఉన్న సుమారు 10 వార్డు లకు మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయం ఏర్పడిన సమస్యపై ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ పై ప్లైన్కు సంబంధించిన సమస్యను అధికారులు, ప్రజల నుంచి తెలుసుకున్న ఎమ్మెల్యే స్వయంగా సమస్యాత్మక ప్రాంతాన్ని సందర్శించి, నీటి సరఫరా ఎందుకు నిలి చిపోయిందనే అంశంపై అధి కారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు ఎమ్మెల్యే తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం రైల్వే, ఆర్ అండ్ బీ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ తదితర శాఖల అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.రైల్వే లైన్ ప్రాంతం లో పైప్ లైన్ పనులకు ఎదురవుతు న్న సాంకేతిక, అనుమతుల సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, రైల్వే లైన్ అవతలి వైపు ఉన్న సుమారు 10 వార్డుల ప్రజలకు నిరంతర మిషన్ భగీరథ తాగునీటి సరఫరా పునరుద్ధరించేలా సమన్వయం తో చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధి కారులను ఆదేశించారు. ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమస్య పరి ష్కారం అయ్యే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు.

## సాకేరలో ఘనంగా గ్రామసభ నిర్వహణ



**సోనాల, సెప్టెంబర్ 09 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండలంలోని సాకేర గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి ధ్యేయంగా గ్రామసభను నిర్వహించారు. సర్పంచ్ మోతి సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీవో రత్నాకర్ రావు, స్థానిక ప్రజలు మరియు వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మరియు గ్రామంలో సీసీ కెమెరాలు పెట్టాలని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "గ్రామప్రజల భాగస్వామ్యంతోనే సాకేర రూపురేఖలు మారుతాయి. ప్రతి సమస్యను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం," అని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మిథున్ చక్రవర్తి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హ్యాండ్‌రైటింగ్ టేబుల్స్, పుస్తకాల పంపిణీ





**తలమడుగు, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి )** మండలంలోని పల్సీ (కె) ప్రా థమిక పాఠశాలలో రిటైర్డ్ వ్యవసాయ అధికారి, రచ యిత బోరే మురళి 30 మం ది విద్యార్థులకు సుమారు పదివేల రూపాయల విలువ గల హ్యాండ్ రైటింగ్ టేబు ల్స్‌తో పాటు పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థుల చదువుకు ఉపయోగపడే లా ఈ సామగ్రిని అందించడం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థు లు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య హాజరై మాట్లాడారు. విద్య లేకుండా భవిష్యత్తులో ముందుకు సాగడం కష్ట మని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించా రు. విద్యను ఆయుధంగా చేసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగా లని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కళ్యాణం రాజేశ్వర్, సర్పంచ్ నైతం చిన్ను, రిటైర్డ్ టీచర్ రాజవర్ధన్, మాజీ ఎంపీటీసీ వెంకన్న, సల్ల దేవన్న, పాఠ శాల ఉపాధ్యాయులు సురేందర్ యాదవ్, గణేష్, జీపీ సెక్రెట్రి జైపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఆదుకున్న దిశ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి



**సారంగాపూర్, సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అభినంద నీయమని దిశ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల భూమేష్ అన్నారు. సారంగాపూర్ గ్రామానికి చెందిన భూమేష్ అరుదుగా లభించే ఏబీ నెగిటివ్ రక్తగ్రూప్‌కు చెందిన రక్తాన్ని అత్యవసర సమయంలో కావేరి వాలంటరీ బ్లడ్ బ్యాంకులో దానం చేశారు. ఎమర్జెన్సీ సమయాల్లో రక్తం అవసరమైన వారికి గతంలోనూ పలుమార్లు అత్యవసరంగా రక్తదానం చేసి ఆదుకున్నట్లు తెలిపారు రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భూమేష్ మాట్లాడుతూ, యువత రక్తదానంపై అవగాహన పెంచుకుని, అత్యవసర సమ యాల్లో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు.

## మహారాష్ట్ర డీజేలతో ఉపాధి కోల్పోతున్నాం మామడ డీజే లింగన్న

**జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేసిన స్థానిక డీజే నిర్వాహకులు**



**సారంగాపూర్, సెప్టెంబర్ 09,ప్రజా జ్యోతి** మహారాష్ట్రకు చెందిన డీజే నిర్వాహకులు నిర్మల్ జిల్లాకు వచ్చి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల తాము ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని పేర్కొంటూ జిల్లాకు చెందిన 100 మందికి పైగా స్థానిక డీజే నిర్వాహకులు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక డీజే నిర్వాహకులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. మహారాష్ట్రకు చెందిన డీజేలు జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల స్థానికంగా ఈ వృత్తిపై ఆధారపడిన వారికి ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని తెలిపారు. అదే సమయంలో అధిక శబ్దంతో డీజేలు నిర్వహించ డం వల్ల సౌండ్ పొల్యూషన్ పెరిగి ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని వివరించారు.వారి సమస్యలను ఎస్పీ డా. జి. జానకి షర్మిల సానుకూలంగా విని, స్థానిక డీజే నిర్వాహకులకు భరోసా కల్పించారు. మహారాష్ట్రలో డీజేల వినియోగంపై ఉన్న ఆంక్షల కారణంగా అక్కడి నుంచి కొంతమంది నిర్వాహకులు ఇతర ప్రాంతాలకు వస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. నిర్మల్ జిల్లాకు మహారాష్ట్ర నుంచి డీజేలు రాకుండా నిబంధనల పరిధిలో అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అయితే అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా, నిబంధ నలకు అనుగుణంగా పరిమిత శబ్ద స్థాయిలోనే డీజేలను నిర్వహిం చాలని ఎస్పీ సూచించారు. ప్రజల ఆరోగ్యం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖకు డీజే నిర్వాహకులు సహకరించాలని కోరారు."నిర్మల్ పోలీస్... మీ పోలీస్..." ప్రజల సమస్యలను విని, నిబంధనల పరిధిలో పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

## పురాతన శివాలయం ను సందర్శించిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ లోని అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ గంగారామ్ బాబా మఠము, శివాలయమును ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా మఠము ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన మండ పాన్ని పూజలు నిర్వహించి ప్రారంభించారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పవని, భారత దే శంలో పుట్టడం మన అదృష్టమని పేర్కొన్నారు. హిందూ సంస్కృతి సంప్రదాయాల వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయన్నారు. ధర్మం వైపు నిలబడినప్పుడు ఎలాంటి కష్టాలు రావని అన్నారు. ఎమ్మెల్యే తో పాటు కౌన్సిలర్ రేవతి హనుమాన్‌లు ఉన్నారు.

## స్పీకర్ పై వ్యాఖ్యలు, మాదిగల డప్పు కొట్టిన స్థలాన్ని శుద్ధి చేయడం అమానుషం

**మంద కృష్ణ మాదిగ స్పందించాలి**

**"దొర ఏందిరో దొర పీకుడేందిరో" విప్లవ గీతాన్ని గుర్తుచేసి ఘాటుగా అసెంబ్లీలో స్పందించిన**

**ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జుపటేల్**



**ఖానాపూర్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** తమ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నో సమస్యల్ని అసెంబ్లీలో చర్చించాల్సిన పరిస్థితిని అసెంబ్లీ నడవనీయ కుండా ఇటు బిజెపి బి ఆర్ఎస్ వాళ్లు అడ్డుకుంటున్నారని ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ అన్నారు దొరల అహంకారంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ విజయో త్సవ సంబరాలు తట్టుకోలేక బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రజాదృష్టి తరలించేందుకే గౌరప్రద అసెంబ్లీ స్పీకర్ పదవిని కించపరిచేలా వ్యక్తిగత పదజాలంతో దూషించడం తో పాటు మాదిగలు ఇటీవల జరిగిన సంఘటనలకు కేసీఆర్ ఫామ్ హౌస్ ప్రాంతంలో డప్పుచప్పుడులు చేసిన నేలను శుద్ధి చేయడం దొరల దురహంకారానికి నిదర్శనం అని నిర్మల్ జిల్లా ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జుపటేల్ బుధవారం అసెంబ్లీ సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు 75వ దశకంలో అప్పటి దొరల దురహంకారాన్ని రూపుమాపేందుకు గూడ అంజయ్య రాసిన "ఊరు మనదిరో ఈ వాడమన్నదిరో దొర ఏందీ రో వాడి పీకుడేందిరో" పాటను గుర్తు చేసి కెసిఆర్ బిఆర్ఎస్ ప్రతిపక్ష ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల దురహంకారంకు ముడి కట్టారు తరాలు మారుతున్న దొరల అహంకారం ఇంకా తగ్గలేదన్నట్లు దళితులను ఇంకా అంటరాని వాళ్ళు గానే గుర్తించడం హేయమైన చర్య అని అన్నారు ఈ దళితుల విషయంలో మందకృష్ణ పోరాటాలకు చివరగా మాదిగ అన్న పదానికి నిర్వచనంగా వారికి అండదండగా స్పందించి మాదిగల తరఫున పోరాటాలు చేయాలని అసెంబ్లీ సాక్షిగా కోరారు గద్దర్, అందెశ్రీ లాంటి విప్లవ కవులను విస్మరించిన చరిత్ర కెసిఆర్ దని గుర్తు చేశారు. ఇప్పటికైనా మాదిగ బిడ్డలు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వివిధ వృత్తుల్లో పి ఎ, పి ఎస్, డ్రైవర్ ఇతరత్ర దాంట్లో పనిచేస్తున్న వ్యక్తులు వెంటనే తప్పుకోవాలని అవసరమైతే అధికార పార్టీ ఎమ్మెల్యే తదితరుల మధ్య పనులు చేసుకునేందుకు వీలు కల్పిస్తామని అన్నారు.జరిగిన సంఘటనలు ప్రజలు గమనిస్తున్నా రని ఇలాంటి చర్యన్ని ప్రతి ఒక్కరు ఖండించాల్సిందేనని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు

## గిరిజన డిగ్రీ కళాశాలలో ఘ నంగా తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి )**ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ని తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో తెలం గాణ మాండలిక భాషా దినోత్సవం పురస్కరించుకుని ప్ర జాకవి కాళోజీ నారాయణరావు చేసిన సేవలను స్మరించుకున్నా రు. ఈ సందర్భంగా తెలంగాణ భాష ,యాస, సంస్కృతి, సాహిత్య వైభ వాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివకృష్ణ వివరిం చారు. కాళోజి రచనలు సా మాన్య ప్రజల జీవన విధా నం, వారి భావోద్వేగాలు, సామాజిక సమస్యలను ప్ర తిబింబిస్తాయని తెలుగు అ ధ్యాపకురాలు శిరీష పేర్కొ న్నారు. తెలంగాణ మాండ లికం కేవలం మాట్లాడే భాష మాత్రమే కాదని అది తెలంగాణ ప్రజల జీవనశైలి, సంస్కృతి, సంప్రదాయాలు ఆత్మ గౌరవానికి ప్రత్యేకమ నిలె ఫ్లెంటు పుట్ట లక్ష్మణ్ పే ర్కొన్నారు. కళాశాల అధ్యా పకులు మాట్లాడుతూ వి ద్యార్థులు తమ మాతృ భాషను, స్థానిక యాసను, గౌర విస్తూ తెలంగాణ సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకు లు,సిబ్బంది విద్యార్థులు పాల్గొని కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. తెలంగాణ భాష వైభవాన్ని కాపాడు తూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రిపై ఉందని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయి

**నలుగురు కానిస్టేబుళ్లకు హె డ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి**

**పదోన్నతి చిహ్నాన్ని అలంక రించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి )** జిల్లాకు చెందిన నలుగురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టే బుల్‌గా పదోన్నతి లభించిం ది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య కార్యాల యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పదోన్న తి పొందిన సిబ్బంది భుజ స్కంధాలపై పదోన్నతి చిహ్నా న్ని అలంకరించి అభినందన లు తెలిపారు.పదోన్నతి పొందిన వారిలో జె. మహేం దర్ -- వన్‌టౌన్, ఎం. దేవీ దాస్ -- గుడిహత్నూర్ ఇద్దరు అధికారులు నిర్మల్ జిల్లాకు, జె. రమేష్ -- నేరడి గొండ, ఎం.ఎ. కరీం -- తల మడుగు ఇద్దరు అధికారు లు జగిత్యాల జిల్లాకు బ దిలీ అయ్యారు.ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మా ట్లాడుతూ పదోన్నతితో బాధ్యతలు మరింత అధిక మవుతాయని, విధి నిర్వా హణలో మరింత నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజ లకు మెరుగైన సేవలు అందిం చాలని సూచించా రు. పదోన్నతి పొందిన అధి కారులు తమ తదుపరి బాధ్యతలను సమర్థవంతం గా నిర్వర్తించాలని ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ అధ్య క్షుడు పెంచాల వెంకటేశ్వ ర్లు, సిసి కొండరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం నుంచి జిల్లా అధికా రిగా ఎదిగిన బిట్ల గంగన్నకు ఘన సన్మానం



**తలమడుగు, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)** గ్రామ స్థాయి నుంచి ఒక సా మాన్య కుటుంబానికి చెందిన బిట్ల గంగన్న ఒక జిల్లా అ ధికారిగా నియమితులైనందుకు హర్షం వ్యక్తం చేస్తు ఘనంగా సన్మానించి సత్కరించారు. మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన నిర్మల్ జిల్లా డీ ఆర్ డీ ఏ డీ పీ ఎంగా పనిచేసి రిటైర్ అ యిన బిట్ల గంగన్నను ఆయన చిన్ననాటి మిత్రుడు, మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ఉడుగు రాకేష్, ఉప సర్పంచ్ కె. వెంక టేష్ , వార్డు సభ్యులు జె. ఉత్తమ్, ఎన్. అశోక్, వెంకన్న యాదవ్, మాజీ ఎంపీటీసీ, గ్రామ పెద్దలు గోనెల గంగ న్న, జి. సంజీవ్ రెడ్డి, జి. ప్రకాష్ రెడ్డి, ఏ అయ్యన్న, టి. గంగన్న, జి. సాంబశివ్, రాజేశ్వర్, ఆర్ బాలాజీ, ఏమో హన్, ఎం. పోశెట్టి మార్కె ట్ డైరెక్టర్, గ్రామస్తులు ఘ నంగా సన్మానించారు.

## మావల పోలీస్ స్టేషన్‌ను ఆ కస్మికంగా పరిశీలించిన జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**స్టేషన్ రికార్డులను ఎప్పటి కప్పుడు నవీకరించాలి**

**ఆర్థిక నేరాలకు అడ్డుకట్ట వేసేలా పటిష్టమైన గస్తీ ని ర్వహించాలి**

**బాధితుల ఫిర్యాదుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవ హరించాలి**

**కోర్టుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యా ప్తు చేపట్టాలి**






**మావల, సెప్టెం బర్ 9,( ప్రజా జ్యోతి )** బుధవా రం మావల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆకస్మి కంగా పరిశీలించారు. పోలీ స్ స్టేషన్ పరిసరాలను పరిశీ లించి పరిశుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. స్టేషన్ లోని రికార్డులను ఎప్పటిక ప్పుడు నవీకరిస్తూ, పెండిం గ్ కేసుల దర్యాప్తును వే గ వంతం చేయాలని తెలిపా రు. రాత్రి సమయాల్లో పటి ష్టమైన గస్తీ నిర్వహిస్తూ ఆర్థి క నేరాలు జరగకుండా ముం దస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యా దుల పట్ల బాధ్యతాయు తంగా వ్యవహరించి, వారి సమస్యలను సత్వరమే పరి ష్కరించేలా చర్యలు తీసుకో వాలన్నారు. కేసుల దర్యా ప్తును పకడ్బందీగా కొనసాగి స్తూ కోర్టుల్లో నేరస్థులకు శిక్ష లు పడేలా ఆధారాలను సేక రించాలని తెలిపారు. సస్పె క్ట్ షీటర్లు, రౌడీ షీటర్ల కదలి కలపై నిరంతరం నిఘా ఉం చి, వారిని తరచూ తనిఖీ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, మావల సీఐ బీడీ ప్రేమ్ కు మార్, ఎస్సైలు రాజశేఖర్, సాయిలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్కంపూర్ లో దోమల నిర్మూలనకు చర్యలు




**నేరడిగొండ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** ప్రస్తుత వర్షాకాలం, మారిన వాతావరణ పరిస్థితుల వల్ల ప్రబలే సీజనల్ వ్యాధులను అరికట్టడమే లక్ష్యంగా మండల పరిధిలోని లకంపూర్ (బి) గ్రామంలో బుధవారం విస్తృతంగా ఫాగింగ్ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సేడమకి సుజాత గంగాధర్ ప్రత్యేక చొరవ తీసుకొని దోమల నివారణ కోసం ఫాగింగ్ మిషన్ ద్వారా గ్రామంలోని అన్ని వీధుల్లో మందు పిచికారీ చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వర్షాల కారణంగా గ్రామంలో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి తీవ్రమైన లార్వా సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి వీధి, మురికి కాలువలు, నీరు నిలిచే ప్రాంతాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేయించినట్లు పేర్కొన్నారు. గ్రామస్థులు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు.

## లింగాపూర్ ఎస్ బిఐ బ్యాం కులో నూతన మేనేజర్ కు ఘన సన్మానం



**కడెం,సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి):**మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఎస్ బిఐ బ్యాంకులో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేనేజర్ సంతో ష్ కుమార్ ను కడం మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భుక్యాఅమ్మి బాబూరావు, లింగాపూర్ గ్రా మ సర్పంచ్ కుమ్మరి రంజి త్, లింగాపూర్ గ్రామ ఉప సర్పంచ్ కమ్మల లక్ష్మి, స్వామి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమ్మి బాబూ రావు మాట్లాడుతూ, బ్యాంకుకు వచ్చే రైతులు, ఖాతాదారులకు ఎటు వంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని మేనేజర్‌ను కోరారు. బ్యాంకుకు వచ్చే వారికి అవసరమైన సలహాలు,సూ చనలు అందిస్తూ, బ్యాంకు అభివృద్ధికి తమ వంతు స హాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.రైతులు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయ కులు కోల నరేష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల సత్యం రెడ్డి, గడ్డం మల్లారెడ్డి, పుష్ప లత, ఆకుల అనిల్ గౌడ్, రాజ్ కుమార్, ఖాతాదారులు పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ లో ఘనంగా కా ళోజీ నారాయ ణరావు జ యంతి వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి)** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు బుధవారం పెన్ గంగా భవ న్ లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ని ర్వహించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, అధికారులు కాళోజీ నారాయణరావు చిత్రపటా నికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సాధారణ ప్రజానీ కానికి అర్థమయ్యేలా తెలంగాణ యాసలో ఎన్నో కవితలు రచించి, ప్రజలను చైత న్యపరిచిన గొప్ప వ్యక్తి కాళోజీ అని కొనియాడారు. కాళోజీ సేవలకు కేంద్ర ప్రభుత్వం 1992 లో పద్మ విభూషణ్ అవార్డు ఇచ్చి సత్కరించిం దని చెప్పారు. ఆయన పుట్టి న రోజును తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకుం టున్నామని తెలిపారు. కాళోజీ లాంటి గొప్ప వ్యక్తుల జయంతులను ఈ విధంగా అధికారికంగా నిర్వహించుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయ మని అన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాల అధికారికంగా నిర్వహించడం ద్వారా భావితరాల వారికి వారి గొప్పత నాన్ని తెలియ జెప్పిన వారి మవుతామని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో డిఆర్ఓ స్రవంతి, ఏవో వర్ణ,రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## కాళోజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-- జిల్లా కలెక్టర్ కె. హరిత**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి** తెలుగు భాషా దినోత్సవం, ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో బుధవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హరిత హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజం పట్ల కాళోజీకి ఉన్న బాధ్యత, ప్రజల్లో సామాజిక చైతన్యం తీసుకురావడానికి ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. తెలుగు భాష అభివృద్ధికి, ప్రజా సమస్యలపై తన రచనల ద్వారా కాళోజీ చేసిన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు యువరాజ్, డేవిడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ యాదవ్, కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి భాస్కర్, మార్కెట్ చైర్మన్ మంగ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ పునఃప్రారంభంపై ఎం పీ, ఎమ్మెల్యే స్పందించాలి

## మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 9, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభం కోసం చేప డుతున్న రిలే నిరాహార దీక్ష లు 32వ రోజుకు చేరుకు న్నాయి. న్యూ హౌసింగ్ బో ర్డు, సంజీయ్ నగర్ కలోని వాసులు రిలే నిరాహార దీక్ష లో పాల్గొన్నారు. బుధవారం దీక్షా శిబిరాన్ని మాజీ ము న్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేం దర్ సందర్శించి దీక్షాదారు లకు సంఘీభావం తెలిపారు. సీసీఐ పునఃప్రారంభం కోసం పోరాటం చేస్తున్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా జోగు ప్రేమేంద ర్ మాట్లాడుతూ ప్రస్తుత బీజేపీ ఎంపీగా ఉన్న నగేష్ అప్పటి ఉద్యమంలో మాజీ మంత్రి జోగు రామన్నతో కేంద్ర మంత్రులను కలిసి సీ సీ ఐ పునః ప్రారంభం పై కేంద్రంపై ఒత్తిడి పెంచిన అయన ప్రస్తుత బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్‌తో కలిసి ఇప్పుడు సీసీఐ పునఃప్రారంభం కోసం కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా ఆత్మ గౌరవానికి ప్రతీకగా ఉన్న సీ సీఐ పరిశ్రమను తిరిగి ప్రా రంభిం చేదుకు మాజీ మంత్రి జోగు రామన్న అప్పటి ఎంపీ నగేష్‌తో కలిసి పలు మార్లు కేంద్ర మంత్రులను క లిసి విజ్ఞప్తులు చేశారని తెలి పారు. అయితే సీసీఐ పునః ప్రారంభంపై కేంద్రం నుంచి స్పష్టమైన చర్యలు లేకపోవ దంతో ప్రజలు నిరాశకు గుర య్యారని అన్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం టీ ఎస్ ఐ పాస్ ద్వారా సీసీఐ పరిశ్రమను పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, కేంద్ర ప్రభు త్వానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లేఖలు రాసినా స్పందన రాలేద



ని ప్రేమేందర్ పేర్కొన్నారు. అందుకే ప్రస్తుతం సీసీఐ పు నఃప్రా రంభం కోసం ప్రజలు రిలే నిరాహార దీక్షలు చేప డుతున్నారని తెలి పారు. ఆదిలాబాద్ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశా లు కల్పిం చాలనే లక్ష్యంతో మాజీ మంత్రి జోగు రామన్న ఐటీ టవర్ ఏర్పాటు చేసి సుమారు రెండు వేల మంది యువతకు ఉద్యోగాలు క ల్పించేలా కృషి చేశారని అ న్నారు. అలాగే రేణుక పరిశ్ర మను ప్రారంభించే దశలో ప్ర స్తుత ఎమ్మెల్యే పాయల శంకర్ అడ్డుపడ్డారని ఆయన ఆరోపించారు. సీసీఐ ప రిశ్రమ పునఃప్రారంభం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని జోగు ప్రేమేందర్ పిలుపు నిచ్చారు. ఆదిలాబాద్ ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష అయిన సీసీఐ పునః ప్రారంభం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఇజ్జగిరి నారాయణ, గంద్రత్ రమేష్, లోకారి పోశెట్టి, మెట్టు ప్రసాద్, ఆత్రం వెంకటేష్, ఈశ్వర్ దాస్, అశోక్ స్వామి, పవన్ నా యక్, విలాస్, సృజన్ రెడ్డి, సురేందర్, కలీం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిక సంఘ భవన నిర్మాణానికి సహకరించాలి

**జన్నారం,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్లో బుధవారం రోజున పురగిరి క్షత్రియ పెరిక సంఘం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా నాయకులు అక్కల రమేష్, బొడ్డు తిరుపతి, సంఘ మానయ్య, మల్లేష్, ముత్తె నారాయణ మరియు మండల పెరిక నాయకుల సమక్షంలో పెరిక సంఘ భవన నిర్మాణ కోసం స్థలం , భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జన్నారం మండల పెరిక సంఘానికి సొంత భవనం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని అందుకు అనువైన స్థలాన్ని గుర్తించి భవిష్యత్తులో భవన నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు పెరిక కులస్తులందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. పెరిక సమాజ అభ్యున్నతికి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా సంఘభవనాన్ని ఏర్పాటు చేసేందుకు కార్యవర్గం కృషి చేస్తుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పెరిక సంఘం అధ్యక్షులు కానిగంటి శివలింగం, గౌరవ అధ్యక్షులు ఎంబడి సత్యం, ప్రధాన కార్యదర్శి గూడా అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతి, ముత్యం సతీష్, మండల నాయకులు అల్లం రవి, పేరం శ్రీనివాస్, కుదిరే వెంకన్న, యువజన నాయకులు పేరం మహేందర్, కానిగం టి లక్ష్మణ్, కొట్టే హరికృష్ణ, అల్లం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉపసర్పంచుల సమస్యలపై పోరాటమే లక్ష్యం

**జిల్లా ఫోరం ఉపాధ్యక్షుడిగా కొదురుపాక పవన్**

**ఆసిఫాబాద్ సెప్టెంబరు 9 ప్రజా జ్యోతి** జిల్లా ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా తిర్యాణి మండలం నాయకపుగూడ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొదురుపాక పవన్ ఎన్నికయ్యా రు. బుధవారం ఆసిఫా బాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఫోరం కార్యవర్గ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తిక్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, జిల్లా అధ్యక్షుడు దీపక్ ముండే అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పవన్‌ను ఫోరం నాయకులు, పలువురు ఉపసర్పంచులు శాలువాతో సత్కరించి అభి నందనలు తెలిపారు. అనంతరం పవన్ మాట్లాడు తూ తనపై నమ్మ కంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉపసర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తానని



చెప్పారు. గ్రామపం చాయతీల అభివృద్ధిలో ఉపసర్పంచుల పాత్ర కీలకమని, వారికి తగిన గుర్తింపు గౌరవం దక్కేలా కృషి చేస్తాన న్నారు. ఉపసర్పంచుల సమస్యల ను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఫోరం తరపున నిరంతరం పోరాడు తామని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సర్పంచులు, పంచాయతీ పాలకవర్గాలతో సమన్వయంతో పనిచేస్తాన న్నారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల ఉపసర్పంచులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పవన్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఉపసర్పంచులు, ఫోరం నాయకులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల హక్కుల కోసం సమరమే!

## రూ.3 వేల గౌరవ వేతనం ఇవ్వాల్సిందే.. శిలాఫలకాలపై పేర్లు ఉండాల్సిందే

### జిల్లా వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు గులాం జావిద్





**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** వార్డు సభ్యుల హక్కులు, గౌరవం, గుర్తింపు కోసం అవసరమైతే జిల్లా స్థాయిలో ఉద్యమం చేపడతామని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు గులాం జావిద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా వార్డు సభ్యుల సమావేశంలో వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం నుంచి అందాల్సిన సౌకర్యాలపై విస్తృతంగా చర్చించారు.ప్రతి వార్డు సభ్యుడికి నెలకు రూ.3 వేల గౌరవ వేతనం అందించాలని సమావేశంలో డిమాండ్ చేశారు. అలాగే ఆయా వార్డుల్లో చేపట్టే అభివృద్ధి పనుల శిలాఫలకాలపై సంబంధిత వార్డు సభ్యుడి పేరు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వార్డు సభ్యులు కీలకంగా పనిచేస్తున్నప్పటికీ వారికి తగిన గుర్తింపు, గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**అండగా ఉంటా.. పోరాడతా**

జిల్లాలో ఏ వార్డు సభ్యుడికి ఏ సమస్య వచ్చినా అండగా నిలిచి, పరిష్కారం కోసం ముందుండి పోరాడతానని గులాం జావిద్ హామీ ఇచ్చారు. వార్డు సభ్యులకు ఇవ్వాల్సిన గౌరవం, గుర్తింపు కల్పించక పోతే సంఘటితంగా ఉద్యమిస్తామని తెలిపారు. హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**ఐక్యతతోనే హక్కుల సాధన**

తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు బోట్ల కార్తీక్ ముఖ్య అతిథిగా పాల్గొని వార్డు సభ్యుల సమస్యలకు మద్దతు తెలిపారు. వార్డు సభ్యులంతా ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోగలరని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి కార్తీక్, ఉపసర్పంచ్ జిల్లా అధ్యక్షుడు దీపక్ ముండే, ఉప సర్పంచ్ ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు చిట్టి నారాయణతో పాటు రాష్ట్ర నాయకులు, వార్డు సభ్యులు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సమన్వయంతో చర్యలు

### రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్





**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీన జిల్లాలో వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించి, వివిధ శాఖల సమన్వయంతో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని ఆకర్షణీయమైన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. యువతలో పర్యాటక రంగంపై ఆసక్తిని పెంపొందించడం తో పాటు జిల్లాల్లోని పర్యాటక ప్రదేశాల ప్రచారం, అభివృద్ధి కోసం ఆసక్తి కలిగిన యువతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. యువ టూరిజం క్లబ్ల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించే కార్యక్రమాలను ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 142 పర్యాటక ప్రాంతాలను గుర్తించిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో సందర్శకులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు వినూత్న ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఫిల్మ్ టూరిజం ద్వారా పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించాలని సూచించారు. జ్ఞాన భారత్ కార్యక్రమంలో భాగంగా అందుబాటులో ఉన్న పురాతన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి డిజిటలైజేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి జిల్లాలోని వివిధ ప్రాంతాలు, దేవాలయాలు, మఠాలు, గ్రంథాలయాలు, విద్యాసంస్థలు, ఇతర సంస్థలు, వ్యక్తుల వద్ద అందుబాటులో ఉన్న మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి సమగ్ర జాబితా రూపొందించాలని ఆదేశించారు. గుర్తించిన మాన్యుస్క్రిప్ట్‌ల ను డిజిటలైజ్ చేసి కేంద్రీకృత సేకరణలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, సహజ పర్యాటక ప్రదేశాలను సమగ్రంగా అభివృద్ధి చేసి, వాటికి విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా మంచిర్యాల జిల్లాను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, పర్యాటక ప్రాంతాలను ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ చాంద గ్రామపంచాయతీ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో బుధవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డులను నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈటెల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా క్షేమం కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల ప్రజా పరిపాలనలో ఇప్పటివరకు కోటి 25 లక్షల లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు. దాదాపు మూడున్నర కోట్ల మంది నిరుపేదలకు ప్రతినెల సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వాలు నూతన రేషన్ కార్డులను మంజూరు చేయక నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా ఎంత చితికిపోయాయో ప్రజలు గ్రహించాలని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయబడతామని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి బాబు సింగ్, నాయకులు కల్లెడ భూమన్న, మల్లేష్, అంగన్వాడీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది,మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బంద్ సంపూర్ణం.

**భూమాచారికి రోజురోజుకు పెరుగుతున్న మద్దతు**





**జన్నారం, సెప్టెంబర్9 (ప్రజాజ్యోతి)** కవ్వాల్ టైగర్ జోన్ ను ఎత్తివేయాలని గత 18 రోజులుగా జన్నారం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త శ్రీరాముల భూమాచారికి మద్దతుగా బుధవారం వర్తక, వ్యాపార సంఘాలు బంద్ ప్రకటించాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు వ్యాపార సంస్థలు మూసివేశారు. దీంతో బందు సంపూర్ణంగా జరిగింది.భూమచారి నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన జన్నారం బీజేపీ మండల కేంద్రంలో భూమచారి చేపట్టిన రిలే నిరాహార దీక్ష 18వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు బీజేపీ మండల శ్రేణులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఆయనతో పాటు దీక్షలో పాల్గొన్నా రు.ఈ సందర్భంగా కవ్వాల్ టైగర్ జోన్‌ను ఎత్తివేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అసెంబ్లీలో తక్షణమే తీర్మానం ప్రవేశపెట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ పోరాటాన్ని మరింత తీవ్రం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు కొంతం శంకరయ్య, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ అజ్మీరా బద్రి నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బెడద గోపాల్, జిల్లా నాయకుడు సంతోష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పిట్ట రాజారావు, పోనకల్ ఉపసర్పంచ్ అప్పాల జలపతి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణను పకడ్బందీగా పూర్తి చేయాలి







**పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియ**

**అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలి**

**మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల మేరకు**

**తొలగించాలి క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాష్ట్ర సీఈఓ సుదర్శన్‌రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, (ప్రజా జ్యోతి )** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను నిర్దేశిత గడువులోగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుం డా పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్ని కల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించా రు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండే లా చూడటంతో పాటు, మృ తులు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల మేరకు గుర్తించి తొలగించాల ని సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి తాంసీ, భీంపూర్ మం డలాల్లో సీఈఓ పర్యటించారు. తాంసీ మండలం ఘోట్కూరి, భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి బూత్ స్థాయి అధికారులు (బీఎల్ ఓలు) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, దరఖాస్తుల పరిశీలన తదితర ప్రక్రియలను తనిఖీ చేశారు. బీఎల్ ఓల వద్ద ఉన్న దరఖాస్తులు, ఓటర్ల జాబితాలను పరిశీలించిన సీ ఈ ఓ, కొత్తగా ఓటరుగా న మోదు చేసుకునేందుకు వ చ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే నిబంధనల ప్రకారం సరిచేయాలని సూచించారు. ఇంటింటి సర్వేలో ప్రతి కుటుంబంలోని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ధ్రువీక రించిన సమాచారం ఆధారంగానే మార్పులు, చేర్పులు, తొలగిం పులు చేపట్టాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో డాక్యుమెంట్లను పరిశీలించి అవసరమైన వివరాలను సేకరిస్తున్నామ ని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. పత్రాలు అందుబాటులో లేని సందర్భాల్లో తహశీల్దార్లు సంబంధిత వ్యక్తులకు మార్గదర్శకాలు అందించి, అవసరమైన పత్రాలను సేకరించి పూర్తిస్థాయిలో ధ్రువీకరించాలని సూచించారు. ఈ ప్రక్రియ అనంతరం కలెక్టర్ల స్థా యిలో నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టను న్నట్లు తెలిపారు.గత మూడు రోజులుగా క్షేత్రస్థాయి పరిశీలన కొనసాగుతోందని, జిల్లాలో ఓటర్ల జాబితా సవ రణ ప్రక్రియ సజావుగా సాగుతోందని ఆయన వివరిం చారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకు నేలా విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించు కునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. బీఎల్‌ఓలు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఈఓ సూచించారు క్షేత్ర స్థాయిలో సేకరించిన ప్రతి వివరాన్ని సమగ్రంగా పరిశీ లించి, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ లో ఓటర్ల జాబితా అత్యంత కీలకమైనదని, ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఎన్నికల సం ఘం మార్గదర్శకాలకు అను గుణంగా ఓటర్ల జాబితా ప్ర త్యేక సమగ్ర సవరణను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బీఎల్‌ఓలు క్షే త్రస్థాయిలో ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో నమోదు కాకుండా మిగి లిపోకుండా ప్రత్యేక దృష్టి సారించాలనిమ్స, అనర్హుల పేర్లు కొనసాగకుండా నిబం ధనల మేరకు చర్యలు చేప ట్టాలని సూచించారు. పర్య టనలో భాగంగా జిల్లా కేం ద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని డైట్ కళాశాల, సంజయ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సీఈఓ, కలెక్టర్ సందర్శించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు.ఈ కార్యక్ర మాల్లో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రా, ఎస్. రాజేశ్వర్, ఆదిలాబాదు, తాంసీ, భీంపూర్ తహశీల్దార్లు శ్రీని వాస్, గణేష్, రమేష్, ఎన్నిక ల నాయబ్ తహశీల్దార్లు సూరజ్, ఇస్తారీ, ఎన్నికల సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు, స్థానిక ప్రజాప్రతి నిధులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, సిబ్బం ది, ఓటర్లు పాల్గొన్నారు.

## ధర్మారావుపేటలో 'పోషణ్ మాస్' ఉత్సవాలు ప్రారంభం



**దండేపల్లి,సెప్టెంబర్09 (ప్రజాజ్యోతి):** మహిళలు, పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత, గ్రామ సర్పంచ్ కొత్త ధర్మయ్య అన్నారు. బుధవారం దండేపల్లి మండలం ధర్మారావుపేట అంగన్వాడీ కేంద్రంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 9వ రాష్ట్రీయ పోషణ్ మాస ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. "మన అంగన్వాడీ -- మన బాధ్యత" అనే నినాదంతో అక్టోబర్ 08 వరకు నెల రోజుల పాటు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక వెబ్‌కాస్ట్‌ను వీక్షించిన అనంతరం చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, గుడ్లతో పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. పిల్లల మానసిక వికాసానికి బోధనా సామాగ్రి (టీఎల్ఎమ్) ప్రదర్శించడంతో పాటు 'బాలభరోసా' పథకంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్లు ప్రసన్నకుమారి, విజయ, భాగ్య, సువర్ణ, శ్యామల, సరిత, ఆయా భాగ్యలక్ష్మి, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## సిర్పూర్ పేపర్ మిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ

**గ్రామ సర్పంచ్ లేన్డుగురే సత్తయ్య, సెక్రటరీ ప్రవీణ్ అధ్యక్షతన క్యాంపు నిర్వహణ పాల్గొన్న ఎస్పీఎం ప్రముఖులు**

**దాదాపు 300 మంది పేషెంట్ల కు వివిధ రకాల వ్యాధులను పరీక్షించి ఉచిత మందులు పంపిణీ:**







**సెప్టెంబర్9,సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కబీర్ అహ్మద్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని వేంపల్లి గ్రామంలో సిర్పూర్ పేపర్ మిల్ లిమిటెడ్ ఎస్పీఎం కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ కు అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ లెండు గురే సత్తయ్య, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్,ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ సిర్పూర్ పేపర్ మిల్ ప్రతినిధులతో కలిసి మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు.ఈ మెడికల్ క్యాంపులో తరలివచ్చిన దాదాపు 300 మంది పేషెంట్లకు పరీక్షలు నిర్వహించి,రక్త నమూనాలను సేకరించారు. వివిధ రకాల వ్యాధులు నిర్ధారించిన అనంతరం ఉచిత మంచి మందు లను అందజేశారు. సిర్పూర్ పేపర్ మిల్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ...సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. డాక్టర్లు పేషెంట్లకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. మధుమేహ బాధితులు చక్కెర, అధిక పిండి పదార్థాలు కలిగిన ఆహారాన్ని నియంత్రించాలని, కిడ్నీ వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనల మేరకు ఆహార నియమాలు పాటించాలని సూచించారు. మాజీ ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ మాట్లాడుతూ... జంక్‌ఫుడ్, ఫాస్ట్‌ఫుడ్, అధిక చక్కెర పదార్థాలు, శీతల పానీయాలకు దూరంగా ఉండాలని కోరారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంపైనా శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు మెడికల్ సిబ్బంది పేషెంట్లు పాల్గొన్నారు.

# సరళమైన భాషలో ప్రజల్లో చైతన్యం రగిలించేలా తన రచనల ద్వారా జీవితాంతం కృషి చేసిన మహనీయుడు కాళోజీ నారాయణరావు

### శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్

### జీఎం కార్యాలయంలో ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి

**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం సరళమైన భాషలో ప్రజల్లో చైతన్యం రగిలించేలా తన రచనల ద్వారా జీవితాంతం కృషి చేసిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక చైతన్యవేత్తగా, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించిన ప్రజాకవిగా కాళోజీ విశిష్ట సేవలందించారని తెలిపారు. కాళోజీ నారాయణరావు చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్తో ఆయనను సత్కరించిందని తెలిపారు. కాళోజీ జయంతి అయిన సెప్టెంబర్ 9వ తేదీని తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తూ ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు.



శ్రీరాంపూర్ ఏరియా సందర్శనలో భాగంగా జీఎం ఎక్స్ప్లోరేషన్ పంకజ్ కూడా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కృష్ణ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ సురేష్, ఏజీఎం (ఫైనాన్స్) శ్రీధర్, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, ఏరియా పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఏరియా సర్వేయర్ నర్సింగరావు, పిట్ సెక్రటరీ సందీప్, సీఎంఓఏఐ ప్రతినిధి పద్మతో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తాళ్లపేటలో లబ్ధిదారునికి సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**దండేపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** మండలంలోని తాళ్లపేట గ్రామానికి చెందిన జాడి లక్ష్మి కుటుంబానికి రూ.25,000 విలువైన సీఎం సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల దుర్గ ప్రసాద్ బుధవారం అందజేశారు. మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ సందర్భంగా నాయకులు ఆకుల దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ... నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు కావలసిన అత్యవసర వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడంలో సీఎం సహాయ నిధి ఎంతగానో ఊరటనిస్తుందని తెలిపారు. అర్హులైన బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లింగరావ్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కనక జంగు పటేల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల రామయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎర్రం మల్లేష్, మైనార్టీ మండల



అధ్యక్షుడు నిహాల్ ఖాన్, షేక్ సాదిక్, సందేల తిరుపతి, వార్డు సభ్యుడు కోవ నవీన్, గోపతి లక్మయ్య, కూడిమేత లక్ష్మణ్, ముతే లచ్చయ్య, కామెర లచ్చయ్య, తాళ్లపెల్లి హనుమయ్య, జిల్లపెల్లి వినయ్, దుర్గం రవీందర్, బుద్దె బానేష్, కన్నెపెల్లి అంజి, మలేం రాకేష్, శోహెల్ ఖాన్, సుద్దాల అంజి, బొడకుంట వెంకటేష్, మాదవి శ్రీను, కోట శ్రీను, జాడి వెంకటేష్, శ్యామ్ రావు, మనసూర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భాషను గౌరవిద్దాం.. కాళోజి ఆశయాలను కొనసాగిద్దాం

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రూపునార్ రమేష్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచిన మహాకవి అని అన్నారు. తెలంగాణ మాండలికం, యాస, సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని తన రచనల ద్వారా ప్రపంచానికి పరిచయం చేశారని పేర్కొన్నారు. అన్యాయాలు, అసమానతలపై తన కలంతో ప్రశ్నించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని తెలిపారు. తెలంగాణ భాషను కేవలం మాట్లాడే భాషగా కాకుండా ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నా



రు. కాళోజి చూపిన ప్రజా ఉద్యమ స్ఫూర్తితో సామాజిక న్యాయం, సమానత్వం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భావితరాలకు తెలంగాణ భాష, యాస, సాహిత్యం, సంస్కృతి గొప్పతనాన్ని అందించాలని కోరారు.కార్యక్రమంలో బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగడే మారుతీ పటేల్, బీసీ నాయకులు నారా రవి, జి. రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వేకు రైతులు సహకరించాలి

-ఏఈఓ క్రిష్ణపాల్ సింగ్



**బోథ్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** వానాకాలం-2026 సీజన్లో రైతులు సాగు చేసిన పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే డీసీఎస్ లో నమోదు చేసుకోవాలని మర్లపెల్లి వ్యవసాయ విస్తరణ అధికారి క్రిష్ణపాల్ సింగ్ కోరారు. డీసీఎస్ వాలంటీర్లు క్షేత్రస్థాయి లో రైతులు సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేస్తారని పేర్కొన్నారు. వాలంటీర్లు నమోదు చేసిన పంట వివరాల ఆధారంగానే ప్రభుత్వం కనీస మద్దతు ధరతో పంట కొనుగోలు చేపట్టే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్లకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

## వానాకాలం ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు



**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వానాకాలం 2026 27 సీజన్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల అసోసి యేషన్ ప్రతినిధులు, ధాన్యం--గోనె సంచుల గుత్తేదారులు, ఎస్డబ్ల్యూసీ గోదాము మేనేజర్లతో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా, సీఎంఆర్ డెలివరీ ప్రక్రియల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించి, కొనుగోలు సీజన్ ప్రారంభమయ్యే నాటికి పూర్తిస్థాయిలో సిద్ధం చేయాల న్నారు. అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టి గోదాములను వినియోగానికి అనుకూలంగా ఉంచాలని ఆదేశించారు. గోదాములకు అవసరమైన సిబ్బంది, హమాలీలను ముందుగానే సమకూర్చుకోవాలని, ఓపీఎంఎస్ రసీదులను ప్రతిరోజూ తప్పనిసరిగా క్లియర్ చేయాలని తెలిపారు. ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను గుత్తేదారులు ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని, అన్ని వాహనాలకు జీపీఎస్ అమర్చి సీజన్ ప్రారంభానికి ముందే సిద్ధంగా ఉంచాలని సూచించారు. రైస్ మిల్లర్లు అవసరమైన మేరకు హమాలీలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని, ధాన్యం మిల్లింగ్ అనంతరం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీలను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహణ నుంచి ధాన్యం నిల్వ, రవాణా, సీఎంఆర్ డెలివరీ వరకు అన్ని ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు, గుత్తేదారులు, గోదాము మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై ఆర్జీ--2 ఏరియా ఏజెంట్‌గా వెళ్తున్న డీజీఎం విజయ్ కుమార్‌కు ఘన సత్కారం



**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో డీజీఎం (సేఫ్టీ)గా సేవలందించి, ఇటీవల జరిగిన బదిలీల్లో ఆర్జీ--2 ఏరియాకు ఏజెంట్‌గా బదిలీపై వెళ్తున్న విజయ్ కుమార్‌ను శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. శ్రీరాంపూర్ ఏరియా నుంచి రిలీవ్ అవుతున్న సందర్భంగా ఏరియా అధికారుల సమక్షంలో బుధవారం ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌గా విజయ్ కుమార్ అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన నాయకత్వంలో 24వ వార్షిక త్రైపాక్షిక భద్రతా సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. అలాగే 56వ భద్రతా పక్షోత్సవాల్లో శ్రీరాంపూర్ ఏరియా తరపున అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, సింగరేణి వ్యాప్తంగా అత్యధికంగా 19 బహుమతులు సాధించడంలో విజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ఇకపై వకీల్‌పల్లి గని ఏజెంట్‌గా కూడా విజయ్ కుమార్ సమర్థవంతంగా రాణించాలని, భవిష్యత్‌లో సింగరేణి సంస్థలో మరిన్ని ఉన్నత హోదాలను అధిరోహించాలని జీఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కృష్ణ ప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) శ్రీధర్, ఏరియా ఇంజనీర్ సురేష్, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, ఐకే ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, ఎస్ఆర్పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, డీజీఎం (స్టోర్స్) మల్లయ్య, ఏరియా పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, సీహెచ్‌పీ ఇన్‌చార్జ్ చంద్రలింగం, మేనేజర్లు సుధీర్ కుమార్ ఝా, వెంకట్ రావు, కూరపాటి శ్రీనివాస్, తిరుపతి, నాగన్న, కోటయ్య, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, ఎంవీటీసీ మేనేజర్ కమ్రుద్దీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా కాళోజీ జయంతి

ప్రజల పక్షాన నిలిచిన కాళోజీ గొంతుక ఎప్పటికీ స్ఫూర్తిదాయకం

సీపీ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ తెలంగాణ యాస, భాషలో సామాజిక అంశాలను తన రచనల ద్వారా ప్రజలకు చేరువ చేసి, వారిలో చైతన్యం కలిగించిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. కాళోజీ కేవలం కవి మాత్రమే కాకుండా సామాన్య ప్రజల సమస్యలను తన రచనల ద్వారా బలంగా వినిపించిన ప్రజా గొంతుకగా నిలిచారని తెలిపారు. సామాన్యుడి భాషలో సామాన్యుడి జీవితాన్ని, సమస్యలను ప్రతిబింబిస్తూ సామాజిక అన్యాయం, అసమానతలు, దోపిడీ, నిరంకుశత్వాన్ని ప్రశ్నించే చైతన్యాన్ని కాళోజీ తన రచనల ద్వారా కలిగించారని పేర్కొన్నారు. 'నా గొడవ' వంటి రచనలు ఆయన ప్రజా చైతన్యానికి ప్రతీకలుగా నిలిచాయని అన్నారు. ప్రజా సేవ, సాహిత్యం, సామాజిక చైతన్యానికి కాళోజీ చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించిందని సీపీ తెలిపారు. కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల సమస్యలను ఓపికగా వినడం, బాధితులకు న్యాయం చేయడం, బలహీన వర్గాలకు అండగా నిలవడం, విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో వ్యవహరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ప్రజల కోసం ప్రశ్నించిన కాళోజీ కలం పోలీసులకు స్ఫూర్తిగా నిలవాలని, ప్రజల భద్రత కోసం పనిచేసే పోలీస్ యూనిఫామ్ ప్రజల నమ్మకానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత చేరువగా, బాధ్యతాయుతంగా, మానవీయ దృక్పథంతో పోలీసింగ్ అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏవో శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు భీమేశ్, శ్రీనివాస్, ఆర్ఐలు శేఖర్, రమేష్, సీసీ సందీప్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్, శివతో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు.

## వార్డు సభ్యుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా మందాడే శివరాం



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వార్డు సభ్యుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా కెరమెరి మండలం ఖైరీ గ్రామపంచాయతీకి చెందిన మందాడే శివరాం ఎన్నికయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎం గార్డెన్‌లో నిర్వహించిన ఫోరం సమావేశంలో ఆయనను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఫోరం జిల్లా అధ్యక్షుడు గులాం జావీద్, రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మందాడే శివరాంను ఫోరం నాయకులు, సభ్యులు అభినందించారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా నాయకులకు శివరాం కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వారి హక్కుల సాధన కోసం ఫోరం ఆధ్వర్యంలో ఐక్యంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

## తెలంగాణ భాషా ఘనతను కాపాడుకోవాలి



**దండేపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** దండేపల్లి మండలం వెలుగనూర్ పాఠశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి రాజన్న మాట్లాడుతూ... తెలంగాణ భాష మరియు సంస్కృతుల గొప్పతనాన్ని, ప్రత్యేకతను రాబోయే తరాలకు తెలియజేస్తూ మనం కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజా చైతన్యాన్ని రగిలించిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు చూసి.. దారి బాగుచేయించిన కౌన్సిలర్

బురదమయమైన రహదారికి తాత్కాలిక పరిష్కారం..

స్థానికుల హర్షం







**ఆసిఫాబాద్, సెప్టెంబరు 9 ప్రజాజ్యోతి** వర్షాలకు బురదమయంగా మారిన దారితో ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను గుర్తించిన 2వ వార్డు కౌన్సిలర్ వైరాగడే గోవింద్ వెంటనే స్పందించారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దస్నాపూర్ 2వ వార్డులో పోచమ్మ ఆలయం సమీపంలోని దారి ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా బురదమయంగా మారింది. దీంతో స్థానికులు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు నడిచేందుకు కూడా ఇబ్బందిగా మారిన పరిస్థితిని కౌన్సిలర్ గోవింద్ స్వయంగా పరిశీలించారు. సమస్యను సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి, వెంటనే దారిని సరిచేయించే చర్యలు చేపట్టారు. బురదను తొలగించి, ప్రజలు రాకపోకలు సాగించేందుకు అనువుగా దారిని మెరుగుపరిచారు. దీంతో కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్న స్థానికులకు ఊరట లభించింది. ప్రజల సమస్యను గుర్తించిన వెంటనే స్పందించి దారి బాగుచేయించడంపై స్థానికులు కౌన్సిలర్ గోవింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు ఆయన చేస్తున్న కృషిని స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వైరాగడే గోవింద్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలు తన దృష్టికి వస్తే వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానన్నారు. వార్డులో రహదారులు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## బాధితురాలికి ఆర్థిక సాయం



**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** రెండు కిడ్నీలు విఫలమైన తిలక్‌నగర్‌కు చెందిన కొత్తపల్లి భాగ్యకు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ పదిహేను వేల ఆర్థిక సాయం అందించింది. మంగళవారం ఆమె నివాసానికి వెళ్లిన ట్రస్ట్ సభ్యులు ఈ సాయం అందజేశారు. భాగ్య శస్త్రచికిత్సకు సుమారు రూ.2 లక్షలు అవసరమని, ఆమె భర్త రాజ్‌కుమార్ కిడ్నీ దానం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దాతలు ముందుకొచ్చి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఎస్.మల్లేష్, సభ్యులు తిరుపతి, మహేందర్, భూమేష్, మనం ఫౌండేషన్ అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

## గర్మిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ అవగాహన సదస్సు

**విద్యార్థులు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

**రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాలి**



**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్మిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది వనిత, సతీష్ విద్యార్థులకు షీ టీమ్ విధులు, లక్ష్యాలు, మహిళలు, బాలికల భద్రత కోసం అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులు లేదా ఇబ్బందులు ఎదుర్కొన్న పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరగాళ్ల మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, అనుమానాస్పద మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రహదారులపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, రహదారి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు, మహిళలు ఎలాంటి ఆపద, వేధింపులు లేదా సమస్యను ఎదుర్కొన్నా వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ వాట్సాప్ నంబర్ 8712659385ను సంప్రదించాలని సూచించారు. ఈ నంబర్లను విద్యార్థులు తమ ఫోన్లలో సేవ్ చేసుకోవడంతో పాటు, అవసరమైన వారికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజ వర్మ, వ్యాయామ ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా దుర్గం జీవన్



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఉప సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా దుర్గం జీవన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఎస్ ఎం ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన ఉప సర్పంచుల ఫోరం సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్, జిల్లా అధ్యక్షుడు ముండే దీపక్ ఆధ్వర్యంలో దుర్గం జీవన్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దుర్గం జీవన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు జిల్లాలోని ఉప సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. జిల్లాలోని ఉప సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఉప సర్పంచుల హక్కుల సాధన కోసం అందరినీ కలుపుకొని ఐక్యంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

## సీఈఆర్ క్లబ్‌ల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**ప్రగతి స్టేడియం క్లబ్‌లో అధునాతన బ్యాడ్మింటన్ కోర్టు ఏర్పాటు**



**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలోని సీఈఆర్ క్లబ్‌తో పాటు నస్పూర్ మనోరంజన్ సముదాయ్ ప్రాంగణంలోని సీఈఆర్ క్లబ్‌ల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు. రెండు సీఈఆర్ క్లబ్‌ల కార్యవర్గ సమావేశం బుధవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జీఎం మునిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ రెండు క్లబ్‌లకు జీఎం అధ్యక్షుడిగా వ్యవహరిస్తుండగా, ముందుగా నూతన కార్యవర్గ సభ్యులను ఆయన పరిచయం చేసుకున్నారు. అనంతరం క్లబ్ సభ్యుల సంఖ్య, సభ్యత్వ రుసుము, వివిధ ఫంక్షన్లకు క్లబ్‌లను కేటాయించడం ద్వారా వసూలు చేస్తున్న రుసుములు, ఇప్పటివరకు ఉన్న ఆర్థిక నిల్వలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రెండు క్లబ్‌లలో మెరుగుపరచాల్సిన వసతులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. క్లబ్‌ల నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టడంతో పాటు ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి పకడ్బందీగా రికార్డులు నిర్వహిస్తూ జవాబుదారీతనంతో వ్యవహరించాలని జీఎం సూచించారు. ముఖ్యంగా క్లబ్‌ల సభ్యత్వాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కంపెనీ స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు అనుగుణంగా శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలోని సీఈఆర్ క్లబ్‌లో అధునాతన బ్యాడ్మింటన్ కోర్టును ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, హెచ్ఓడీ సివిల్ రవి కుమార్, సీనియర్ పీఓ ప్రశాంత్, స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ పాల్ సృజన్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, కోఆర్డినేటర్ సురేష్, రెండు సీఈఆర్ క్లబ్‌ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్సాహంగా వార్షిక క్రీడా పోటీలు

**హాకీ ఫైనల్లో టాస్ ద్వారా అదర్స్ గ్రూప్ విజయం**

**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో 2026--27 వార్షిక క్రీడా పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం శ్రీరాంపూర్‌లోని కృష్ణాకాలనీ శాంతి స్టేడియంలో హాకీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. మొదటి మ్యాచ్‌లో అదర్స్ గ్రూప్ జట్టు, ఎస్ఆర్‌పీ గ్రూప్ జట్టుతో తలపడగా, అదర్స్ గ్రూప్ జట్టు 4--0 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో ఆర్‌కే--7 గ్రూప్, ఐకే గ్రూప్ జట్లు తలపడగా, ఆర్‌కే--7 గ్రూప్ జట్టు 2--0 గోల్స్ తేడాతో విజయం సాధించింది. అనంతరం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అదర్స్ గ్రూప్, ఆర్‌కే--7 గ్రూప్ జట్లు హోరాహోరీగా తలపడటంతో నిర్ణీత సమయం ముగిసే సరికి మ్యాచ్ డ్రాగా ముగిసింది. అయితే భారీ వర్షం కారణంగా మైదానంలో నీరు నిలిచిపోవడంతో అదనపు సమయం ఆట కొనసాగించేందుకు గ్రౌండ్ అనుకూలంగా లేకపోయింది. దీంతో నిబంధనల ప్రకారం విజేతను నిర్ణయించేందుకు టాస్ నిర్వహించారు. టాస్‌లో అదర్స్ గ్రూప్ విజయం సాధించి హాకీ పోటీల విజేతగా నిలిచింది. ఆర్‌కే--7 గ్రూప్ జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. క్రీడాకారులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనగా, క్రీడా ప్రాంగణంలో సందడి నెలకొంది. షెడ్యూల్ ప్రకారం గురువారం లాన్ టెన్నిస్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ధర్నా



**తాండూర్ సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి** పెళ్లి చేసుకుంటానని మూడేళ్లుగా మోసం చేసి ప్రియుడు మొహం చాటే యడంతో ప్రియురాలు అతని ఇంటి ముందు బుధవారం ధర్నా కు దిగింది. వివరాలిలా ఉన్నాయి. తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామానికి చెందిన కొట్టే రవి అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు. యువతి తెలిపిన వివరాల ప్రకారం మూడేళ్లుగా పెళ్లి చేసుకుంటానని చెప్పి మొహం చాటేయడంతో ప్రియుడి ఇంటి ముందు యువతి బంధువులతో కలిసి ధర్నాకు ది గింది. తాండూర్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు కాగా, తమ కుమార్తెను వివాహం చేసుకుంటానని మోసం చేయడంతోనే గత వారం క్రితం ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిందని నాలుగు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొంది వచ్చిందని తెలిపారు అమ్మాయి తల్లిదండ్రులు, బంధువులు తల్లిదం డ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమో దు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

# 25 ఏళ్లుగా పెన్షన్ పెంచకపోవడం అన్యాయం





**డీఏ లింక్డ్ పెన్షన్ అమలు చేయాలి**

**రిటైర్డ్ కార్మికులకు కనీస పెన్షన్ రూ.15 వేలు ఇవ్వాలి**

**ఆల్ ఇండియా కాల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణుమాధవ్**

**రిటైర్డ్ కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది**

**సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గజ్జెల్లి వెంకటయ్య**

**నస్పూర్‌లో ఘనంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల "ఆత్మీయ సమ్మేళనం"**

**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి, కోలిండియా విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్‌ను రూ.15 వేలుగా పెంచాలని, ప్రస్తుత పెన్షన్‌దారులకు డీఏ లింక్డ్ పెన్షన్‌ను అమలు చేయాలని ఆల్ ఇండియా కాల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణుమాధవ్ డిమాండ్ చేశారు. 25 ఏళ్లుగా పెన్షన్‌లో సరైన పెంపు లేకపోవడం విశ్రాంత కార్మికుల పట్ల అన్యాయమని ఆయన అన్నారు. నేటి ధరలకు అనుగుణంగా పెన్షన్‌ను కాలానుగుణంగా పెంచే విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. నస్పూర్ కాలనీలోని సింగరేణి గార్డెన్స్‌లో బుధవారం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో" ఆత్మీయ సమ్మేళనం" ను ఘనంగా నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆళ వందార్ వేణుమాధవ్‌తో పాటు ఫెడరేషన్ ఆఫ్ కోల్ ఇండస్ట్రీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఎం. బాబురావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**రూ.350 నుంచి ప్రారంభమైన పెన్షన్ ఇప్పటికీ ఎందుకు పెరగలేదు?**

సమ్మేళనంలో వేణుమాధవ్ మాట్లాడుతూ.. 1948లో అప్పటి కేంద్ర కార్మిక శాఖ మంత్రి జగ్జీవన్‌రామ్ చేతుల మీదుగా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ప్రారంభమైందని తెలిపారు. 1971లో ఫ్యామిలీ పెన్షన్ స్కీం అమల్లో ఉండగా ప్రధానంగా వితంతు పెన్షన్ అందించేవారని, 1998 మార్చి 31 నుంచి కోల్ మైన్స్ పెన్షన్ స్కీం ప్రారంభమైందని వివరించారు.

అప్పటి పరిస్థితులకు అనుగుణంగా కనీస పెన్షన్‌ను రూ.350గా నిర్ణయించారని, పెన్షన్ స్కీం నిబంధనల ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సమీక్షించి అవసరమైన సవరణలు చేయాల్సి ఉన్నప్పటికీ ఆ విధానం సక్రమంగా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి జీవన వ్యయాలకు అనుగుణంగా డీఏ లింక్డ్ పెన్షన్ అమలు చేయడం అత్యవసరమన్నారు. "కనీస పెన్షన్ రూ.15 వేలు చేయాలన్నారు . రిటైర్డ్ కార్మికుల కుటుంబాలు చాలీచాలని పెన్షన్‌తో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం, సీఎంపీఎఫ్ ట్రస్టీ బోర్డు వెంటనే స్పందించాలని కోరారు.

**రిటైర్డ్ కార్మికుల హక్కుల కోసం పోరాటం: గజ్జెల్లి వెంకటయ్య**

సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గజ్జెల్లి వెంకటయ్య మాట్లాడుతూ.. సింగరేణి విశ్రాంత కార్మికుల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని అన్నారు. సింగరేణిలో సుమారు 16,900 మంది విశ్రాంత కార్మికులు రూ.1,000 లోపు పెన్షన్ పొందుతున్నారని తెలిపారు. తమ వేతనాల నుంచి రికవరీ చేసిన మొత్తాలనే పెన్షన్‌గా చెల్లిస్తున్న నేపథ్యంలో పెన్షన్ పెంపుపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. సీపీఆర్ఎంఎస్/హెల్త్ కార్డు వైద్య పరిమితిని రిటైర్డ్ కార్మికులకు రూ.25 లక్షలకు పెంచాలని, అధికారులకు అందుతున్న వైద్య సౌకర్యాలతో సమానంగా విశ్రాంత కార్మికులకు కూడా వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ ప్రయోజనాలను అర్హులైన విశ్రాంత ఉద్యోగులకు వర్తింపజేయాలని, ఖాళీ సింగరేణి క్వార్టర్లను వయోవృద్ధుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన రిటైర్డ్ కార్మికులకు కేటాయించాలని కోరారు.

**వైద్యం, పెన్షన్‌పై ప్రత్యేక శ్రద్ధ అవసరం: పూదరి నర్సయ్య**

సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య మాట్లాడుతూ.. పెన్షన్‌తో పాటు రిటైర్డ్ కార్మికుల వైద్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సీఎంపీఎఫ్/సీపీఆర్ఎంఎస్ కార్డు ఉన్న విశ్రాంత ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములకు అన్ని రకాల వ్యాధులకు పరిమితులు లేకుండా వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రస్తుత నిమ్స్ టారిఫ్‌కు బదులుగా సీజీహెచ్ఎస్ టారిఫ్ ప్రకారం వైద్య సేవలు అందించాలని, సింగరేణి ఆసుపత్రుల్లో విశ్రాంత ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములకు ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే రిటైర్డ్ ఉద్యోగుల కోసం సంచార వైద్యశాలలు ఏర్పాటు చేసి ఉచిత మందులు అందించాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో కూడా హెల్త్ కార్డు చెల్లుబాటయ్యేలా కార్పొరేట్ ఆసుపత్రులతో ఒప్పందాలు చేయాలని సూచించారు.

**విశ్రాంత ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం: పెట్టం లక్ష్మణ్**

సంఘం గౌరవ సలహాదారు పెట్టం లక్ష్మణ్ మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధికి జీవితంలో ఎన్నో సంవత్సరాలు సేవలందించిన విశ్రాంత ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం కల్పించే బాధ్యత సంస్థతో పాటు ప్రభుత్వాలపై ఉందన్నారు. 70 సంవత్సరాలు దాటిన విశ్రాంత ఉద్యోగులకు కూడా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, రూ.30 వేల లోపు పెన్షన్ పొందుతున్న వారికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తరించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్, సమస్యలపై ఎప్పటికప్పుడు సమీక్షించే ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఢిల్లీ కోర్టు కేసు పురోగతిని వివరించిన ఎం. బాబురావు**

ముఖ్య అతిథి ఫెడరేషన్ ఆఫ్ కోల్ ఇండస్ట్రీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఎం. బాబురావు పెన్షన్‌కు సంబంధించిన సమస్యలపై ఢిల్లీ కోర్టులో కొనసాగుతున్న న్యాయపరమైన అంశాల పురోగతిని విశ్రాంత ఉద్యోగులకు వివరించారు. కేసు పరిణామాలను అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించి, పెన్షన్ సమస్య పరిష్కారం కోసం జరుగుతున్న ప్రయత్నాలను తెలియజేశారు.

**20 తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదం**

సభకు అధ్యక్షత వహించిన జిల్లా గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న విశ్రాంత ఉద్యోగుల ప్రధాన సమస్యలు, డిమాండ్లపై తీర్మానాలను ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ముఖ్యమైన తీర్మానాల్లో సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ రూ.15 వేలకు పెంపు, డీఏ లింక్డ్ పెన్షన్ అమలు, సీఎంపీఎఫ్/సీపీఆర్ఎంఎస్ కార్డుదారులకు పరిమితులు లేకుండా వైద్య సేవలు, సీజీహెచ్ఎస్ టారిఫ్ అమలు, సింగరేణి ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, గ్రామీణ ప్రాంతాల్లో సంచార వైద్యశాలలు, ఇతర రాష్ట్రాల్లో హెల్త్ కార్డు చెల్లుబాటు, ప్రతి సంవత్సరం మెడికల్ చెకప్ సౌకర్యం, దీర్ఘకాలిక వ్యాధులకు ప్రత్యేక ఉచిత వైద్యం, హెల్త్ కార్డు పరిమితిని రూ.25 లక్షలకు పెంపు ఉన్నాయి. అలాగే సంస్థ లాభాల్లో అర్హులైన విశ్రాంత ఉద్యోగులకు ప్రాఫిట్ షేరింగ్ బోనస్, వేజ్‌బోర్డు–10 నుంచి అర్హులైన వారికి గ్రాట్యుటీ ప్రయోజనం, ఖాళీ సింగరేణి క్వార్టర్ల కేటాయింపు, ప్లాట్ల కేటాయింపులో అవకాశం, 70 ఏళ్లు దాటిన వారికి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, రూ.30 వేల లోపు పెన్షన్ పొందేవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల విస్తరణ, ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్ ఏర్పాటు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమీక్షా వ్యవస్థ, విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్యం––ఆర్థిక భద్రత––గౌరవప్రద జీవనానికి సంక్షేమ చర్యల బలోపేతం, కేంద్ర––రాష్ట్ర ప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యం, సంబంధిత సంస్థల సమన్వయంతో శాశ్వత పరిష్కారం వంటి అంశాలపై మొత్తం 20 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ తీర్మానాలను సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు చైర్మన్, కోలిండియా చైర్మన్, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని సమావేశం నిర్ణయించింది.

**జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం.. మృతులకు నివాళి**

సమ్మేళనం ప్రారంభానికి ముందు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్య అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. మృతి చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు గౌరవ సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. "నవ్వుతూ నా భవిష్యత్తు" అనే ఆత్మీయ భావనతో విశ్రాంత ఉద్యోగులంతా ఒక కుటుంబంలా కలుసుకుని ఈ మహా సమ్మేళనాన్ని ఆహ్లాదకరంగా, ఆనందంగా, ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరినీ మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు అలవోయిన గంగన్న, పానుగంటి పోచన్న, నల్లగొండ సదాశివచారి, పూసాల వెంకటరత్నం, సలహాదారు గట్టు ప్రమోద్ తో పాటు లక్ష్మినారాయణ, దొంతుల సాయి, సుంకరి రమేష్, రాజమల్లు, పోతు రవీందర్‌రెడ్డి, బోనగిరి కృష్ణ, హన్మంతరావు, సాయన్న, రామయ్య, మల్లేష్, జూకంటి సారయ్య, గూడూరి యాదిరెడ్డి, గుర్రాల కృష్ణారెడ్డి, కోల సత్తయ్య, కే. సత్యనారాయణ, వీరాచారి, కొమురయ్య, మధుసూదర్, కే. శంకర్, చంద వైకుంఠం, బూర్ల జ్ఞాణి తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ ఆశయాలను కొనసాగిద్దాం

**మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ**

**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకుని మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నాలుగో డివిజన్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. నాలుగో డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఆర్‌కే–6 కొత్త రోడ్డులోని డివైడర్లపై వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. చిన్నారుల చేతుల మీదుగా మొక్కలు నాటించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు సేవలను స్మరించుకున్నారు. 1914లో జన్మించిన కాళోజీ తెలంగాణ ప్రజల జీవన విధానం, కష్టాలు, ఆకాంక్షలను తన రచనల్లో ప్రతిబింబిస్తూ ప్రజలను చైతన్యపరిచారని పేర్కొన్నారు. తెలంగాణ మాండలిక భాషపై ప్రత్యేక పట్టు కలిగిన ఆయన కవితలు, రచనల ద్వారా ప్రజా ఉద్యమాలకు బలాన్ని చేకూర్చారని తెలిపారు. చిన్న వయసులోనే కాళోజీ ప్రజా ఉద్యమాల్లో పాల్గొని జైలు జీవితం అనుభవించారని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. వరంగల్‌లో నిజాం పాలనకు వ్యతిరేకంగా జెండా ఎగురవేసినందుకు నగర బహిష్కరణకు గురయ్యారని తెలిపారు. అనంతరం పౌర హక్కులు, విద్యార్థుల హక్కులు, సామాజిక న్యాయం, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలోనూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాళోజీ గళమెత్తారని, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఎమ్మెల్సీగా కూడా ప్రజల తరఫున తన స్వరాన్ని వినిపించారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1992లో పద్మవిభూషణ్ పురస్కారం లభించిందని తెలిపారు. తెలంగాణ యాస, భాష, సంస్కృతిపై కాళోజీకి అపారమైన అభిమానం ఉండేదని, పలు భాషల్లో ప్రావీణ్యం కలిగిన ఆయన తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా గుర్తించడం ద్వారా కాళోజీ సేవలకు మరింత గౌరవం లభించిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం, సాహిత్యం, కళలు, ప్రజా చైతన్యానికి కాళోజీ అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. చిన్నారులతో మొక్కలు నాటించడం ద్వారా పచ్చదనం ప్రాధాన్యతను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ నాయకులు కోట మల్లయ్య, మాజీ ఎంపీటీసీ అయిత రమా సుధాకర్, మల్యాల రవీందర్ గౌడ్, ఆకునూరి సంపత్, చిలగాని భూమయ్య, యువజన నాయకులు అరుణ్, సాయి, గౌతమ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు భారీగా తరలిరావాలి

**సెప్టెంబర్ 10న 'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి**

**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (టీజీఈజేఏసీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 10న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా టీజీఈజేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఈ 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి కోరారు. ఆఫీస్ సబార్డినేట్ నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ మహా ధర్నాలో



పాల్గొని మంచిర్యాల జిల్లా సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహా ధర్నా ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చని, ప్రతి ఉద్యోగి తమ బాధ్యతగా



భావించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా కో–చైర్మన్లు పొన్నమల్లయ్య, శ్రీపతి బాపురావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ బొడ్డు శ్రావణ్ కుమార్, సెక్రటరీలు నడిమెట్ల సత్యనారాయణ, తంగళ్లపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితిని సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలి

**అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 9,సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. బుధవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డీసీపీ ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, మంచిర్యాల నగరపాలక సంస్థ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, చెన్నూర్, క్యాతనపల్లి మున్సిపల్ చైర్పర్సన్‌లతో కలిసి వినాయక చవితి వేడుకల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటు, విద్యుత్, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. డీసీపీ ఎ.భాస్కర్ మాట్లాడుతూ గణేష్ మండపాల



నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి జాతరకు భక్తులు తరలిరావాలి

**శుక్రవారం ఘనంగా జాతర మహోత్సవం.. సరండి సర్పంచ్ మొహర్లే బాపూజీ పిలుపు**



**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి): సరండి:** వాంకిడి మండలం సరండి గ్రామంలో శుక్రవారం నిర్వహించనున్న ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని జాతరను విజయవంతం చేయాలని సరండి గ్రామ సర్పంచ్ మొహర్లే బాపూజీ పిలుపునిచ్చారు. గ్రామంలో ఎల్లమ్మ తల్లి జాతరకు ఎంతో విశిష్టమైన ప్రాధాన్యత ఉందని, ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో జాతర మహోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సర్పంచ్ ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు ఐకమత్యంతో జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, మొక్కులు, దర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీరు, భక్తుల రాకపోకలకు అనుకూలమైన ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. జాతర ప్రాంగణంలో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ నిర్వాహకులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**భక్తిశ్రద్ధలతో జాతరను నిర్వహిద్దాం**

ఎల్లమ్మ తల్లి జాతర కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమమే కాకుండా గ్రామ ప్రజలందరినీ ఒకచోట చేర్చే ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని మొహర్లే బాపూజీ అన్నారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు అందరూ కలిసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులు ప్రశాంతంగా పూజలు నిర్వహించుకుని, మొక్కులు చెల్లించుకుని తిరిగి వెళ్లేలా సహకరించాలని తెలిపారు. ఎల్లమ్మ తల్లి కృపతో సరండి గ్రామం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. శుక్రవారం జరిగే ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి సరండి గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని సర్పంచ్ మొహర్లే బాపూజీ ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. జాతరను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## కలెక్టరేట్‌లో నూతన పార్కింగ్ సదుపాయం ప్రారంభం

**ప్రజలు, సిబ్బంది సౌకర్యార్థం ప్రత్యేక పార్కింగ్ స్థలం**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 9 ప్రజా జ్యోతి** కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్లు, ద్విచక్ర వాహనాల పార్కింగ్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ కె. హరిత బుధవారం ప్రారంభించారు. కలెక్టరేట్‌కు నిత్యం వివిధ పనుల నిమిత్తం పెద్ద సంఖ్యలో ప్రజలు, అధికారులు, సిబ్బంది వస్తుంటారని, వాహనాల నిలుపుదలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. పార్కింగ్ సదుపాయం అందుబాటులోకి రావడంతో కలెక్టరేట్ ప్రాంగణంలో వాహనాల క్రమబద్ధీకరణతోపాటు ప్రజలకు మరింత సౌకర్యం కలగనుంది. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు యువరాజ్, మర్కెట్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. దత్తారావుతో పాటు వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్టోబర్ 1 నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్ హరిత**




**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** వానాకాలం 2026--27 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో పౌరసరఫరాల శాఖ, కొనుగోలు ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు ముందుగానే కల్పించాలన్నారు. ధాన్యం నిల్వకు అవసరమైన గోదాములను గుర్తించి సిద్ధంగా ఉంచాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాల్లో కాకుండా ఎత్తయిన, చదునైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అక్టోబర్ 1 నాటికి అన్ని కేంద్రాలను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అనంతరం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు నిర్దేశించిన 16 ప్రశ్నలకు సంబంధించిన నిజసమయ ఫొటోలను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. గత సీజన్‌కు సంబంధించిన ధాన్యం, గన్నీ సంచుల లెక్కలను త్వరితగతిన సరిచేయాలని సూచించారు. ధాన్యం రవాణా వాహనాలు, గన్నీ సంచుల నిల్వ, లారీల రవాణాకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఈ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. రైతులకు సకాలంలో పారదర్శకంగా సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, కొనుగోలు ఏజెన్సీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆర్డీవో కార్యాలయ సిబ్బంది సామూహిక సెలవులు



**మంచిర్యాల, 9, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మంచిర్యాల ఆర్డీవో కార్యాలయ సిబ్బంది సామూహిక సెలవులు పెట్టారు టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది మొత్తం చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మూకుమ్మడిగా సెలవులు పెట్టారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఆర్డీవో జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల సాధన కోసం చేపడుతున్న కార్యక్రమానికి సహకరిస్తున్నందుకు టీజీఈజేఏసీ తరపున ఆర్డీవోకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో సింగరేణి కాంట్రాక్టు ఉద్యోగి మృతి....





**తాండూర్ సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి** తాండూరు మండలం బుధవారం తెల్లవారుజామున పెట్రోల్ బంక్ సమీపంలోని దాబా వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి కాంట్రాక్టు ఉద్యోగి మెకార్తి రాజేశం( 45)మృతి చెందాడు. బోయపల్లి గ్రామానికి చెందిన రాజేశం తెల్లవారుజామున విధులు నిర్వహించడానికి గోలేటి సి ఎస్ పి కి తన మోటారు బైక్పై వెళుతుండగా వెనుక నుంచి ఎర్టిగా వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలతో రహదారిపై రక్తపు మడుగులతో పడిపోయినాడు. స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకువెళ్లగా అక్కడి వైద్యులు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. వెంటనే రాజేశంను శవపంచనామా నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. మృతుని భార్య మౌనిక ఫిర్యాదు మేరకు తాండూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగ పనిచేస్తున్న మెకార్తి రాజేశం మరణ వార్త విని కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు, తోటి ఉద్యోగులు ఆయన మరణ వార్త విని జీర్ణించుకోలేక శోకసముద్రంలో మునిగిపోయారు. మృతునికి భార్య మౌనిక తో పాటు ఇద్దరు పిల్లలు కాగా డాడీ డాడీ అంటూ మా వైపు చూడు డాడీ ..ఒక్కసారి లే దాడి అంటూ ఏడుస్తున్న తీరు అందరి ముఖంలో దుఃఖాన్ని నింపేసింది.

# సరండి గ్రామంలో పోలాల అమావాస్య సందడి

**రైతుల పండుగకు ఘన స్వాగతం.. గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ మొహుర్లే బాపూజీ**

**ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి తండోపతండాలుగా భక్తులు రావాలి**

**ఆసిఫాబాద్ ఆర్సీ,సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):వాంకిడి:** మండలంలోని సరండి గ్రామపంచాయతీ పరిధిలో పోలాల అమావాస్య పండుగ సందడి నెలకొంది. రైతులు, గ్రామీణ కుటుంబాలకు ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ పండుగను పురస్కరించుకుని సరండి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఆకట్టుకుంటోంది. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా కొనసాగుతున్న గ్రామీణ ప్రాంతాల్లో పోలాల అమావాస్యకు ప్రత్యేక స్థానం ఉంది. రైతుల వ్యవసాయ జీవితంలో పశువులు, ముఖ్యంగా ఎద్దులు కీలక పాత్ర పోషిస్తాయి. ఏడాది పొడవునా వ్యవసాయ పనుల్లో రైతులకు సహకరించే పశువులను గౌరవిస్తూ వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఈ పండుగలో ప్రధాన సంప్రదాయంగా కొనసాగుతోంది. పండుగ సందర్భంగా రైతులు తమ పశువులను శుభ్రంగా స్నానం చేయించి, అందంగా అలంకరించి, పూజలు నిర్వహిస్తారు. పశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆరోగ్యంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతు కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సరండి గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సర్పంచ్ మొహుర్లే బాపూజీతో పాటు గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకుల చిత్రాలను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలందరికీ పోలాల అమావాస్య శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొహుర్లే బాపూజీ మాట్లాడుతూ పోలాల అమావాస్య కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, రైతు జీవితం, పశువులపై ఉన్న అనుబంధం, పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా




వస్తున్న పండుగల ప్రాధాన్యతను యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రైతు సంక్షేమం, గ్రామాభివృద్ధి, ప్రజల ఐక్యతే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు మంచి పంటలు పండాలని, పశువులు ఆరోగ్యంగా ఉండాలని, గ్రామంలో ఎల్లప్పుడూ ప్రశాంతమైన వాతావరణం నెలకొనాలని కోరుకున్నారు. పోలాల అమావాస్య సందర్భంగా గ్రామంలోని ఇళ్లలో ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రజలు సిద్ధమవుతు న్నారు. పండుగ నేపథ్యంలో గ్రామంలో పల్లె వాతావరణం, సంప్ర దాయ కళ ఉట్టిపడేలా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రజలు కుటుంబసభ్యులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకు నేందుకు సిద్ధమవుతున్నారు. రైతు పశువు అనుబంధానికి ప్రతీకగా నిలిచే పోలాల అమావాస్య పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ఎల్లమ్మ తల్లి జాతరకు భక్తులు తరలిరావాలి

**శుక్రవారం ఘనంగా జాతర మహోత్సవం..**

**3వ వార్డు మెంబర్ పెట్కులే విజయ్ పిలుపు**



**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):సరండి:** వాంకిడి మండలం సరండి గ్రామంలో శుక్రవారం నిర్వహించనున్న ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని 3వ వార్డు మెంబర్ పెట్కులే విజయ్ పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల ఆరాధ్య దైవంగా ఎల్లమ్మ తల్లిని కొలుస్తూ ప్రతి సంవత్సరం జాతర మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నామని ఆయన తెలిపారు. జాతర మహోత్సవం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుందని, అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులు కుటుంబ సమేతంగా హాజరై పూజలు, మొక్కులు నిర్వహించుకోవాలని కోరారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. గ్రామంలో నిర్వహించే జాతర అనేది కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదని, గ్రామ ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆత్మీయ వేడుక అని పెట్కులే విజయ్ అన్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ జాతరలో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ పెద్దల సూచనలు, యువత సహకారంతో జాతరను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు.జాతరకు పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ వారికి సహకరించాలని తెలిపారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడడం వంటి అంశాల్లో గ్రామ ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. జాతర ప్రాంగణంలో భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ నిర్వాహకులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఐకమత్యానికి ప్రతీకగా జాతరఎల్లమ్మ తల్లి జాతర గ్రామ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కొనసాగించే పవిత్రమైన వేడుకగా నిలుస్తోందని పెట్కులే విజయ్ పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక సంప్రదాయాలను కొనసాగిస్తూ యువత కూడా జాతరలో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు వస్తే జాతర మరింత వైభవంగా నిర్వహించుకోవచ్చని అన్నారు. అమ్మవారి సన్నిధిలో భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని, కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించుకోవాలని సూచించారు. ఎల్లమ్మ తల్లి కృపతో గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. శుక్రవారం నిర్వహించే ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి సరండి గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జాతరను విజయవంతం చేయాలని 3వ వార్డు మెంబర్ పెట్కులే విజయ్ కోరారు. ప్రతి ఒక్కరి సహకారంతో జాతరను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

## సచిన్ టెండూల్కర్‌ను కలిసిన రాయపూడి నాగేంద్ర



**తిర్యాణి సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** చరిత్రగల రౌత సంకేపల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్న రాయపూడి నాగేంద్ర శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం భారతరత్న, అంతర్జాతీయ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌ను కలిశారు. రౌత సంకేపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా కృషి చేస్తున్నట్లు నాగేంద్ర తెలిపారు. జాతీయ జట్టులో చోటు సంపాదించేందుకు సచిన్ టెండూల్కర్ నుంచి విలువైన మార్గదర్శకాలు, సూచనలు తీసుకున్నట్లు చెప్పారు.ముంబైకి విమానంలో వెళ్తున్న నాగేంద్రను నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ 2027 కోర్ టీం తరపున ఘనంగా సాగనంపారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ కమిటీ చైర్మన్ మడావి గుణవంత్ రావు, ముఖ్య సలహాదారులు సిడాం అర్జు మాస్టర్, కొమ్రం భీం కుటుంబ సభ్యులు, కోఆర్డినేటర్ కొమరం వెంకటేష్ లు నాగేంద్ర ను అభినందించారు. ఆదివాసులపై ఉన్న ప్రేమతో నాగేంద్ర చేస్తున్న సేవలు అభినందనీయమని చైర్మన్ గుణవంత్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తదితరులు హాజరయ్యారు.

## తిమ్మాపూర్‌లో బీజేపీకి షాక్

**బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మండల నాయకుడు**



**మంచిర్యాల, 9,సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి):**లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో బీజేపీకి షాక్ తగిలింది. బీజేపీ మండల నాయకుడు, గత సర్పంచ్ ఎన్నికల్లో 500 ఓట్లు సాధించిన సంగ లచ్చన్న బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు సమక్షంలో బుధవారం తున బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, ఉపాధ్యక్షుడు అంకతి రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇండ్ల లింగన్న ఆధ్వర్యంలో చేరిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు లచ్చన్నకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సంగ లచ్చన్న మాట్లాడుతూ.. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ నాయకత్వంలో మంచిర్యాల నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ప్రజల మధ్యే.. ప్రజల కోసం.. సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న ఉప సర్పంచ్ గుర్నులే దొడ్డజీ (బాపన్)

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** వాంకిడి: ప్రజలతో మమేకమై, గ్రామ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా సరండి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గుర్నులే దొడ్డజీ (బాపన్) ముందుకు సాగుతున్నారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి చొరవ చూపడం, అవసరమైన సందర్భాల్లో అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం ద్వారా ప్రజలతో మంచి సంబంధాలను కొనసాగిస్తున్నారు. ఉప సర్పంచ్ పదవిని బాధ్యతగా భావిస్తూ గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గ్రామంలో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్ తదితర సమస్యలు ఎదురైనప్పుడు ప్రజల నుంచి సమాచారం తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడేందుకు ముందుకు వస్తున్నారు. గ్రామాభివృద్ధి విషయంలో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలనే ఆలోచనతో పనిచేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజా ప్రతినిధిగా గ్రామంలోని ప్రతి కుటుంబంతో సన్నిహితంగా ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. చిన్న సమస్య అయినా, పెద్ద సమస్య అయినా ప్రజలు తన దృష్టికి తీసుకువస్తే ఓపికగా విని, సాధ్యమైన పరిష్కారం కోసం కృషి చేయడం ఆయనలో కనిపించే ప్రత్యేకతగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా యువతను ప్రోత్సహించడం, గ్రామంలో ఐక్యతను పెంపొందించడం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెబుతున్నారు. గ్రామంలో జరిగే సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో కలిసి ముందుకు సాగుతున్నారు. గ్రామంలోని సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యం కాదని, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, అధికారులు, గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తిగా, సమస్యలపై స్పందించే నాయకుడిగా గుర్నులే దొడ్డజీ (బాపన్) తనదైన గుర్తింపు తెచ్చుకుంటున్నారని పలువురు గ్రామస్థులు పేర్కొంటున్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తనకు ముఖ్యమని భావిస్తూ, పదవికి గౌరవం తీసుకురావడంతో పాటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని చెబుతున్నారు. రానున్న రోజుల్లో సరండి గ్రామపంచాయతీ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేసేందుకు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తన వంతు కృషి చేస్తానని ఉప సర్పంచ్ గుర్నులే దొడ్డజీ (బాపన్) పేర్కొంటున్నారు. ప్రజల నమ్మకమే బలం.. గ్రామాభివృద్ధే లక్ష్యం.. సేవా కార్యక్రమాలే మార్గంగా ముందుకు సాగుతున్న గుర్నులే దొడ్డజీ (బాపన్)కు గ్రామ ప్రజల నుంచి అభినందనలు, మద్దతు లభిస్తున్నాయి.జర్నలిస్ట్ కృష్ణపల్లిసురేష్!.



# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఉచిత విద్యుత్‌తో రైతులకు ఎంతో ప్రయోజనం: ఉప్పుల కృష్ణ**

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్09 (ప్రజాజ్యోతి):** బంబారా గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కృష్ణాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించడం వల్ల రైతులకు సాగు సమయంలో విద్యుత్ ఖర్చుల భారం తగ్గుతుందని, దీనివల్ల రైతులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. రైతులే దేశానికి వెన్నెముక అని, రైతులు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఉప్పుల కృష్ణ అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. గతంలో వ్యవసాయానికి విద్యుత్ సమస్యలు ఎదురైన సందర్భాలు ఉండేవని, ప్రస్తుతం ఉచిత విద్యుత్ అందుబాటులో ఉండటంతో రైతులు తమ పంటలను సాగు చేసుకునేందుకు మరింత ధైర్యంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. సాగు ఖర్చులు పెరుగుతున్న పరిస్థితుల్లో ఉచిత విద్యుత్ రైతులకు కొంత ఊరటనిస్తోందని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత కావాలని, రైతులకు అండగా నిలిచే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తారని ఉప్పుల కృష్ణ అన్నారు. రైతులకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ రంగం బలోపేతానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరుతూ, రైతుల సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఉప్పుల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత విద్యుత్ అందుతున్నందుకు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణాజీ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, నాగోష, శంకర్, గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.జర్నలిస్ట్ కృష్ణపల్లిసురేష్!.



## సిర్పూర్(టి) అటవీ క్షేత్ర అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు

**అటవీ ప్రాంతంలో రహదారి వెంట వెళ్లే బాట సారులు పడ వేసిన ప్లాస్టిక్ వ్యర్థా లను సేకరించి తొలగించిన అటవీ శాఖ సిబ్బంది**

**సిర్పూర్(టి)రేంజ్ పరిధి లోని అటవీ ప్రాంతంలో పులులతో పాటు అనేక వన్యప్రాణాలు సంచరిస్తుంటాయి:**

**పడవేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను పొరపాటున అటవీ జంతువులు ఆహారంగా తీసుకోవడం వల్ల వాటి ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంది:**

**అంతేకాకుండా ప్లాస్టిక్ పర్యావరణాన్ని కలుషితం చేసి భావితరాలకు కూడా తీవ్ర నష్టం కలిగిస్తుంది:**

**అటవీ ప్రాంతంలో ఎవరు ప్లాస్టిక్ పడవేయవద్దని బాధ్యతయుతంగా వ్యవహరించాలని సూచించిన ఇటిక్యాల పహాడ్ బీట్ ఆఫీసర్ మోహన్ రావు:**






**సెప్టెంబర్9,సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సిర్పూర్(టి)రేంజ్ పరిధి లోని ఇటిక్యాల పహాడ్ అటవీ ప్రాంతంలో సిర్పూర్(టి)నుండి ఇటిక్యాల పహాడ్ కు వెళ్లే రహదారి లో ఇటిక్యాల పాట్ బీట్ అధికారి మోహన్ రావు సిబ్బంది తో కలిసి అటవీ ప్రాంతంలో బాటసారిలు పడవేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి తొలగించారు. అనంతరం బీట్ ఆఫీసర్ మోహన్ రావు మాట్లాడుతూ... సిర్పూర్ రేంజ్ పరిధి లోని ఇటిక్యాల పహాడ్ అటవీ ప్రాంతంలో, సిర్పూర్ నుంచి ఇటిక్యాల పహాడ్‌కు వెళ్లే రహదారి వెంటవెళ్లే బాటసారులు పడవేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి తొలగించడం జరిగిందని అన్నారు. ఈ అటవీ ప్రాంతంలో పులులతో పాటు అనేక వన్యప్రాణులు సంచరిస్తుంటాయని తెలిపారు. పడవేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను వన్యప్రాణులు ఆహారంగా పొరపాటున తీసుకోవడం వల్ల వాటి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. అంతేకాకుండా,ప్లాస్టిక్ పర్యావరణాన్ని కలుషితం చేసి భావితరాలకు కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలిపారు.అటవీ ప్రాంతాల్లో ఎవరూ ప్లాస్టిక్ వ్యర్థాలను పడవేయవద్దని, సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతూ పడవేసిన ప్లాస్టిక్ పెడతాలను సేకరించి అవగాహన కల్పించారు. అడవు లను, వన్యప్రాణులను కాపాడటం ఒక్క అటవీ శాఖ బాధ్యత మాత్రమే కాదు మనందరి, ప్రతి ఒక్కరి బాధ్యత తెలిపారు. ప్లాస్టిక్ ను నియంత్రించి ప్లాస్టిక్ రహిత అడవి... ఆరోగ్యకరమైన ప్రకృతి... సురక్షితమైన భవిష్యత్తు చేసుకోవాలని ఇటిక్యాల పహాడ్ బీట్ అధికారి మోహన్ రావు తెలిపారు.

## ఢిల్లీ ఉల్లాస్ మేళాలో తెలంగాణకు ప్రశంసలు.



**మందమర్రి , సెప్టెంబర్ 09( ప్రజాజ్యోతి ):** అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని జవహర్ బాల్ భవన్‌లో నిర్వహించిన ఉల్లాస్ మేళాలో తెలంగాణ స్టాల్ ఆకట్టుకుంది. రాష్ట్రంలో ఉల్లాస్ కార్యక్రమం అమలు తీరును అడిషనల్ సెక్రటరీ అర్చనా శర్మ అవస్థి ఐఏఎస్ ప్రశంసించారు. లంబాడీ జానపద సంస్కృతి, గిరిజన ప్రాంతాల్లో చేపడుతున్న అక్షరాస్యత కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. కాశిపేట మండలం లంబాడీ తండాకు చెందిన వాలంటీర్ రాజేశ్వరి 312 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంతో పాటు 32 మందికి ఉచితంగా కుట్టు శిక్షణ అందించారు. ఆమె సేవలను గుర్తించి సక్సెస్‌స్టోరీగా ఇంటర్వ్యూ చేశారు. తెలంగాణ బృందం లంబాడీ నృత్యం, బతుకమ్మ, బోనాలు, పోతురాజు ప్రదర్శనలతో మేళాలో సందడి చేసింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మొహమ్మద్ నుమాన్, డిప్యూటీ డైరెక్టర్ అనిత, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహణ





**మంచిర్యాల, 9,సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి):**మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పత్తి సునీత మాట్లాడుతూ తెలంగాణ భాషకు ప్రత్యేకమైన మాధుర్యం, యాస, సొగసు ఉన్నాయని అన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. తెలంగాణ భాష గొప్పతనాన్ని గుర్తించి, దాని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వహీదా, తెలుగు అధ్యాపకులు కె. సరిత, కె. రజిత, ఆర్. మమత, విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినులు ఉత్సాహంగా ఉపన్యాస, పాటల పోటీల్లో పాల్గొన్నారు.

## ఖో-ఖోలో పీటీజీ విద్యార్థుల సత్తా

**జోనల్ స్థాయి పోటీలకు ఐదుగురు ఎంపిక**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 9 ప్రజా జ్యోతి** జిల్లా స్థాయి ఖో-ఖో పోటీల్లో ఆసిఫాబాద్ పీటీజీ బాయ్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. అద్భుత ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయి పోటీలకు ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. త్వరలో ఆదిలాబాద్‌లో నిర్వహించనున్న జోనల్ స్థాయి పోటీల్లో వీరు ఆసిఫాబాద్ జిల్లా తరపున పాల్గొననున్నారు.అండర్-14 విభాగంలో ఆత్రం మహేష్, విజయ్ (6వ తరగతి) ఎంపిక కాగా.. అండర్-17 విభాగంలో ఏ. మహేందు (8వ తరగతి), సంతోష్ (10వ తరగతి), అనిల్ (8వ తరగతి) స్థానం దక్కించుకున్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జోనల్‌కు ఎంపిక కావడంపై పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమాచారి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ గణేష్, పీడీ సారంగపాణి, పీఈటీ హైదర్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. జోనల్ స్థాయి పోటీల్లోనూ రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పోలాల అమావాస్య శుభాకాంక్షలు

**రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలి : సెల్వట్కార్ పెంటు**




**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సెల్వట్కార్ పెంటు వాంకిడి మండల ప్రజలకు, రైతులకు, రైతు కుటుంబ సభ్యులకు పోలాల అమా వాస్య పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రైతులు, వ్యవసాయంపై ఆధారపడి జీవించే కుటుంబాలకు పోలాల అమావాస్య ఎంతో ప్రత్యేకమైన పండుగ అని ఆయన అన్నారు. ఈ పండుగ సందర్భంగా రైతులు తమ పశువులను, వ్యవసాయ పనిముట్లను పూజిస్తూ ప్రకృతికి, వ్యవసాయానికి కృతజ్ఞతలు తెలియజేయడం మన గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతుల కష్టానికి తగిన ఫలితం దక్కాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి రైతు కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని సెల్వట్కార్ పెంటు ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు, కాలువలు నిండాలని, రైతులకు సాగునీటి సమస్యలు లేకుండా మంచి పంటలు పండాలని కోరుకున్నారు. రైతులు పండించే పంటలతోనే సమాజానికి అన్నం అందుతుందని, రైతుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. పోలాల అమావాస్య పండుగ రైతుల జీవితాలతో విడదీయరాని అనుబం ధాన్ని కలిగి ఉందని, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకుంటూ యువతకు కూడా వాటి విశిష్టతను తెలియజ ేయాలని సూచించారు. పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరుతూ వాంకిడి మండలంలోని ప్రతి రైతు కుటుంబానికి సెల్వట్కార్ పెంటు హృదయపూర్వక పోలాల అమావాస్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోలాల అమావాస్య పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, రైతుల జీవితాల్లో అభివృద్ధి, సంతోషం, శ్రేయస్సు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్ట్ కృష్ణపల్లిసురేష్!.

# జర్నలిజం అంటే ప్రశ్నించే ధైర్యం... నిజాన్ని చెప్పే బాధ్యత

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**జర్నలిజం అనేది సమాజాన్ని నడిపించే ఒక గొప్ప బాధ్యత. ప్రజలకు తెలియని విషయాలను తెలియజేయడం, దాగి ఉన్న వాస్తవాలను వెలికి తీయడం, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జర్నలిస్టు ప్రధాన కర్తవ్యం. ప్రజాస్వామ్యంలో ప్రజలకు, పాలకులకు మధ్య వారధిగా మీడియా పనిచేస్తుంది. ఒక జర్నలిస్టు ప్రతిరోజూ ఎన్నో విషయాలను చూస్తాడు. ఎక్కడో ఒకచోట ప్రజలు సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. ఎక్కడో ఒకచోట ప్రభుత్వ పథకం అమలులో లోపం కనిపిస్తుంది. మరోచోట అధికారి నిర్లక్ష్యం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంది. ఇంకొకచోట సాధారణ వ్యక్తి సాధించిన విజయం సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుంది. వీటన్నింటినీ సమాజం ముందుకు తీసుకురావడమే జర్నలిజం. ప్రజల బాధను వార్తగా చూడకుండా... బాధ్యతగా చూడాలి. జర్నలిస్టు తన కలంతో సమాజంలో ప్రశ్నలు లేవనెత్తగలడు. ఆ ప్రశ్నలు సంబంధిత అధికారులను ఆలోచింపజేయగలవు. ఒక చిన్న వార్తతో సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యకు పరిష్కారం లభించవచ్చు. అందుకే ప్రతి వార్త వెనుక ఒక సామాజిక బాధ్యత ఉంటుంది. జర్నలిజంలో వ్యక్తిగత ఇష్టాలు, అభిప్రాయాలు, రాజకీయ అనుబంధాలు వార్తపై ప్రభావం చూపకూడదు. జర్నలిస్టు ఎవరినైనా విమర్శించినా అది ఆధారాలతో ఉండాలి. ఎవరినైనా ప్రశంసించినా వాస్తవాల ఆధారంగానే ఉండాలి. వ్యక్తులు మారుతారు... ప్రభుత్వాలు మారుతాయి... కానీ జర్నలిజం విలువలు మారకూడదు. నిజాయితీగా పనిచేసే జర్నలిస్టుకు ప్రజల విశ్వాసమే అతిపెద్ద బలం. ఒకసారి ప్రజలు ఒక జర్నలిస్టు మాటను నమ్మితే, ఆ నమ్మకాన్ని కాపాడుకోవడం జీవితాంతం కొనసాగే బాధ్యత. అందుకే వార్త రాసే ముందు ఆలోచన, వాస్తవ నిర్ధారణ, వార్త రాసిన తర్వాత బాధ్యత ఈ మూడు ప్రతి జర్నలిస్టుకు అత్యంత అవసరం.

**కలం అమ్ముడుపోకూడదు**

జర్నలిజం రంగంలో ఎన్నో ఒత్తిళ్లు ఎదురవుతాయి. ప్రశంసలు ఉంటాయి, విమర్శలు ఉంటాయి. కొన్నిసార్లు బెదిరింపులు కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుంది. కానీ నిజాయితీ గల జర్నలిస్టు తన వృత్తి విలువలను వదులుకోకుండా ముందుకు సాగాలి. కలం ఎవరి చేతిలో ఉందో కాదు... ఆ కలం ఏం రాస్తుందో ముఖ్యం. ప్రజల పక్షాన నిలిచే కలం ఎప్పటికీ ఓడిపోదు. నిజం కోసం రాసిన అక్షరం వెంటనే ఫలితం ఇవ్వకపోయినా, కాలం గడిచేకొద్దీ దాని విలువ తెలుస్తుంది. అందుకే జర్నలిస్టు తన వార్తకు ముందు తన మనస్సాక్షిని అడగాలి ఇది నిజమా? ఇది ప్రజా ప్రయోజనానికా? దీనికి ఆధారాలున్నాయా? అని. గ్రామీణ జర్నలిజానికి ప్రత్యేక స్థానం పట్టణాల్లో పెద్ద సమస్యలు వార్తలుగా మారడం సులభమే. కానీ మారుమూల గ్రామాల్లోని ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మరింత కష్టమైన పని. అక్కడ పనిచేసే జర్నలిస్టు ప్రజల మధ్య ఉండాలి. వారి సమస్యలను తెలుసుకోవాలి. వారి మాట వినాలి. అధికారుల స్పందన తీసుకోవాలి. వాస్తవాలను పరిశీలించి వార్తను ప్రజల ముందుంచాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఒక రహదారి సమస్య, పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, తాగునీటి సమస్య, రైతుల ఇబ్బందులు, ఆసుపత్రిలో సౌకర్యాల కొరత వంటి విషయాలు చిన్నవిగా కనిపించినా, ఆ సమస్యలను ఎదుర్కొంటున్న కుటుంబాలకు అవి ఎంతో పెద్దవి. వాటికి అక్షర రూపం ఇవ్వడం ద్వారా జర్నలిస్టు నిజమైన ప్రజాసేవ చేస్తాడు. ప్రజల విశ్వాసమే జర్నలిస్టు సంపద డబ్బు, పదవి, పేరు ఇవన్నీ తాత్కాలికమైనవే. కానీ ఒక జర్నలిస్టు సంపాదించే ప్రజల విశ్వాసం మాత్రం జీవితాంతం నిలిచిపోతుంది. కష్టాల్లో ఉన్న వ్యక్తి నా సమస్యను మీరు రాయండి అని జర్నలిస్టును ఆశ్రయించడం అతనిపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఆ నమ్మకాన్ని దుర్వినియోగం చేయకుండా, ప్రజల సమస్యలను బాధ్యతగా వెలుగులోకి తీసుకురావడం ప్రతి జర్నలిస్టు కర్తవ్యం. వార్తలో సంచలనం కంటే సత్యం గొప్పది. విమర్శలో వ్యక్తిగత ద్వేషం కంటే ప్రజా ప్రయోజనం గొప్పది. కలంలో అధికారాన్ని పొగడటం కంటే నిజాన్ని ప్రశ్నించడం గొప్పది.



జర్నలిస్టుకు పదవి కంటే ప్రజల నమ్మకమే గొప్ప గౌరవం. చివరికి జర్నలిజం ఒక ఉద్యోగంగా మొదలైనా, అది ఒక బాధ్యతగా మారాలి. ఒక వార్తతో ఒక సమస్య పరిష్కారమైతే, ఒక కథనంతో ఒక నిరుపేదకు న్యాయం జరిగితే, ఒక ప్రశ్నతో ఒక వ్యవస్థలో మార్పు వస్తే---అదే జర్నలిస్టు సాధించిన అసలైన విజయం. కలం ఆగకూడదు... నిజం దాగకూడదు... ప్రజల గొంతుక మూగబోకూడదు. ప్రజల కోసం రాసే ప్రతి అక్షరం చరిత్రలో ఒక చిన్న మార్పుకు నాంది కావాలి. అదే నిజమైన జర్నలిజం. అదే జర్నలిస్టు గౌరవం. అదే ప్రజాస్వామ్యానికి అక్షర బలం.

# పేదల కడుపు నింపుతున్న సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహర్లే బాపూజీ

**ఆపదలో ఉన్న వారికి అండగా.. ఆకలితో ఉన్న వారికి అన్నదాతగా**

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహర్లే బాపూజీ పేదలు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గ్రామంలో ఎవరైనా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని తెలిసినా, ఆకలితో ఉన్నారని తెలిసినా వెంటనే స్పందిస్తూ వారికి అవసరమైన సహాయం అందించేందుకు ముందుకు వస్తున్నారు. పేదల కష్టాలను దగ్గరగా చూసిన బాపూజీ, తనకు సాధ్యమైన మేరకు వారికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఆహారం అందించడం, అత్యవసర పరిస్థితుల్లో సహాయం చేయడం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటున్నారు. సర్పంచ్ పదవి అంటే కేవలం అధికార బాధ్యత మాత్రమే కాదని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండటమే నిజమైన ప్రజాసేవ అని బాపూజీ ఆచరణలో చూపిస్తున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. పేదల కడుపు నింపడం, అవసరంలో ఉన్న వారికి చేయూత అందించడం వంటి సేవా కార్యక్రమాలతో గ్రామంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని తెలిపారు. గ్రామంలో పేద కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వారికి ఏ విధంగా సహాయం చేయగలమనే ఆలోచనతో బాపూజీ ముందుకు సాగుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఎవరు ఏ పార్టీకి చెందిన వారన్నది కాకుండా, అవసరంలో ఉన్నవారికి మానవతా దృక్పథంతో సహాయం చేయడమే తన లక్ష్యంగా ఆయన భావిస్తున్నారని పేర్కొంటున్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదనే భావనతో పేదలకు భోజనం అందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు, గ్రామంలో సామాజిక ఐక్యతను పెంపొందించేలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజా సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ బాపూజీ భావిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పేదల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, వారికి అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం వంటి అంశాల్లోనూ ప్రజలకు అండగా ఉండాలని ఆయన ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, కష్టాల్లో ఉన్నవారికి భరోసా కల్పించే వ్యక్తిగా బాపూజీ వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు అంటున్నారు. గ్రామంలో ఎవరికైనా ఇబ్బంది ఉందని తెలిసిన వెంటనే స్పందించడం ఆయనకు అలవాటుగా మారిందని



పేర్కొన్నారు. పదవి ఉన్నంతకాలం ప్రజలకు సేవ చేయడమే కాకుండా, తన వంతు మానవతా సేవను నిరంతరం కొనసాగించాలనే ఆలోచనతో బాపూజీ ముందుకు సాగుతున్నారని స్థానికులు తెలిపారు. పేదల కడుపు నింపుతూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న సర్పంచ్ మొహర్లే బాపూజీ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు. పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే నిజమైన ప్రజాసేవకు గుర్తు అని భావిస్తూ ముందుకు సాగుతున్న బాపూజీకి పలువురు గ్రామస్థులు అభినందనలు తెలియజేస్తున్నారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, తనకు సాధ్యమైనంత వరకు సహాయం చేస్తూ ముందుకు సాగుతున్న ఆయన సేవా దృక్పథం ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొంటున్నారు.